


# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499

సబ్ డిటర్ : మహేష్ యాదవ్: వెల - 6 సంపుటి : 13 - సంచిక 192 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ గురువారం 28- 11 - 2024 పేజీలు : 8







- పెరిగిన ధరలతో సతమతం
- నెలల తరబడి పెండింగ్‌లో బిల్లులు
- పెరగని వేతనాలు, చాలీచాలని బిల్లులు
- కష్టాల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీలు

2లో

సర్కారు బడుల్లో చేరేది ఎక్కువగా పేద కుటుంబాల పిల్లలే. వీరి కోసం ప్రభుత్వం పాఠశాలల్లో ఉచితంగా మధ్యాహ్న భోజనం పెట్టే పథకాన్ని అమలు చేస్తోంది. పౌరసం ఫరాల శాఖ ద్వారా సన్నబియ్యాన్ని పిల్లల సంఖ్యను బట్టి ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు 100, ఆరు నుంచి పది విద్యార్థులకు 150గ్రాముల చొప్పున ఉచితంగా సరఫరా చేస్తున్నారు. ఆహార పదార్థాలను వండి, వడ్డించేందుకు మహిళా సంఘాలతో ఏజెన్సీలను నియమించి వారికి నెలకు రూ.3000 చొప్పున చెల్లిస్తున్నారు. రోజువారీగా విద్యార్థులకు జాతీయ పోషకాహార సంస్థ సూచించిన మెనూ ప్రకారం ఆహారం అందించాలని ప్రభుత్వం నిర్దేశించింది. లక్ష్యం బాగానే ఉన్నా తమకు రోజుకు కనీసం రూ.500కూలి రావడం లేదన్నది ఏజెన్సీల వాదన. సొంత డబ్బుతో సరకులన్నీ కొని పెడితే మూడు నెలలైనా బిల్లులు రావడం లేదంటున్నారు. ధరలు చుక్కలంటుతుంటే మెనూ ఎలా అమలు చేసేదని మధ్యాహ్న భోజన ఏజెన్సీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గురుకులాల మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భోజన చార్జీలు పెంచాలని, మెనూ అమలు చేయించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## తొందరపడి దళారులకు
# ధాన్యం అమ్మి మోసపోవద్దు

- నేడు గుంటూరు, బాపట్ల జిల్లాల్లో మంత్రి నాదెండ్ల పర్యటన
- కల్లాల వద్దే ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యమని స్పష్టీకరణ
- రవాణా, గోనె సంచులు, కూలీలు కొరత లేకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరణ

2లో



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహారం మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు గుంటూరు, బాపట్ల జిల్లాల్లో పర్యటించారు. మంగళగిరి నియోజకవర్గం చిర్రావూరు, గుండె మెడ, దుగ్గిరాల మండలం గోడవర్రు, తెనాలి నియోజకవర్గం వల్లభాపురం మున్నంగి, వేమూరు నియోజకవర్గం కొల్లూరు, ఈపూరు, కాప్రా, జంపని గ్రామాల్లో రోడ్డు వెంబడి ధాన్యం ఆరబోసిన రైతులతో మంత్రి మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు.తొందరపడి దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సూచించారు. కల్లాల వద్దే ధాన్యం కొనుగోలు చేస్తున్నామని... రవాణా నిమిత్తం లారీలు, గోనె సంచులు, కూలీలు కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనం తరం తెనాలి క్యాంప్ కార్యాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశం లో మాట్లాడారు. "ప్రతి జిల్లా నుంచి వచ్చిన సమాచారం మేరకు రైతుకు భరోసా నింపేందుకు అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. గత ప్రభుత్వంలో ఇదే మిల్లుకి అమ్మాలని రైతులకు నిబంధన ఉండేది... ఆ నిబంధన తొలగిస్తూ రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకునే సౌకర్యం కల్పించాం.

## ప్రధాని మోదీని కలిసిన
# తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు

- మోదీని కలిసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్
- మోదీతో కాసేపు ముచ్చటించిన ప్రజాప్రతినిధులు
- రాజాసింగ్ భుజం తట్టిన ప్రధాని మోదీ

2లో



## స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం అదే
## మంత్రి నారా లోకేశ్

- స్కిల్ సెన్సస్, స్కిల డెవలప్ మెంట్ శాఖపై నారా లోకేశ్ సమీక్ష
- స్కిల్ సెన్సస్ నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉండాలని స్పష్టీకరణ
- ప్రీ ఎసెస్ మెంట్ తో పాటు అర్హతలను ఇంటిగ్రేట్ చేయాలని సూచన

2లో






# నిద్రపోతున్నారా

**పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా?**

- మాగనూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఫుడ్ పాయిజన్
- స్కూల్‌లో ఫుడ్ పాయిజన్ తీవ్రమైన అంశమన్న హైకోర్టు
- అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపాటు
- వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామన్న ప్రభుత్వ న్యాయవాదిపైనా ఆగ్రహం


వివరాలు 2లో

మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి...




# టీడీపీలో రెట్టించిన ఉత్సాహం
# పార్టీ కేడర్‌కు చంద్రబాబు అభినందనలు

అమరావతి ప్రతినిధి. నవంబర్ 27 . పల్లె వెలుగు న్యూస్



జగన్ ప్రభుత్వ అరాచక పాలనలో టీడీపీ కార్యకర్తలు ప్రాణాలు, ఆస్తులు పోగొట్టుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, గ్రామస్థాయి కార్యకర్తలతో ఇవాళ(బుధవారం) చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సభ్యత్వ నమోదులో మొదటి పది స్థానాల్లో ఉన్న నియోజకవర్గ ఎమ్మెల్యేలు, నేతలను అభినందించారు. అనతికాలంలోనే 52 లక్షల సభ్యత్వాలకు చేర్చడంపై ప్రత్యేకంగా మంత్రి లోకేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.

టీడీపీ బలోపేతానికి అన్ని ఆర్గనైజేషన్లలో పార్టీ నాయకత్వాన్ని నియమిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అభివృద్ధికి నాంది పలుకుతున్నాం. సుపరిపాలనకు ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తప్పులు చేసిన వారిని చట్టపరంగా శిక్షపడేలా చేస్తామని హెచ్చరించారు.

2లో

## నారా లోకేశ్ ను అభినందించిన సీఎం చంద్రబాబు




- కొద్ది వ్యవధిలోనే 52 లక్షల టీడీపీ సభ్యత్వాల నమోదు
- టీడీపీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ లో ప్రత్యేకంగా ప్రస్తావించిన చంద్రబాబు
- సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామని చెప్పామని వెల్లడి

వివరాలు 2లో

# ఇచ్చేది అరకొర..
## పౌష్టికాహారమెలా?

**మూడు నెలలకోసారి చెల్లింపులు..**

మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రతినెలా వేతనాలు మంజూరు కావడం లేదు. జూలైలో వేతనాలు చెల్లించగా అప్పటి నుంచి ఎదురుచూస్తున్నారు. మెనూప్రకారం ఆహారపదార్థాలు కొనడానికి ప్రభుత్వం ముందుగా డబ్బు చెల్లించకపోవడంతో ఏజెన్సీలే సొంతంగా కొనుగోలు చేసి వండి పెడుతున్నాయి. ఆ డబ్బు ప్రభుత్వం నుంచి రావడానికి కనీసం మూడు నెలలు ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

**పెరిగిన ధరలతో బెంబేలు...**

ప్రస్తుతం అన్నిరకాల వస్తువుల ధరలు అమాంతం పెరగడంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టడం తలకుమించిన భారంగా మారుతోందని ఏజెన్సీ నిర్వాహకులు వాపోతున్నారు. మార్కెట్‌లో నూనె ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. దీనికి తోడు వివిధ రకాల పప్పు ధరలు మండుతున్నాయి. మొన్నటికి మొన్న కూరగాయల ధరలు కూడా చుక్కలనంటగా, ఇప్పుడిప్పుడే కిందకు దిగి వస్తున్నాయి. పాఠశాలల్లో వండే ఏజెన్సీలకు ధరలకు అనుగుణంగా పెంచుతూ, నెలానెలా బిల్లులు చెల్లించాలని నిర్వాహకులు కోరుతున్నా ఈ విషయంలో ప్రభుత్వం స్పందించడం లేదు. దీంతో అవస్థలు పడుతున్నామని నిర్వాహకులు వాపోతున్నారు.

**మధ్యాహ్న భోజన లక్ష్యాలు..**

ఆకలి బాధ నుంచి దూరం చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెంచడం, హాజరు శాతం మెరుగు పరచడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం, పిల్లల్లో సామాజిక సమభావన పెంచడంతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూప్రకారం పిల్లలకు భోజనం వడ్డించడం మధ్యాహ్న భోజన లక్ష్యం.

**మెనూ ప్రకారం వండాల్సిన పదార్థాలు..**

ప్రభుత్వం రోజువారీగా నిర్దేశించిన మెనూ ఇలా ఉంది. సోమవారం కిచిడి, పలు రకాల కూరగాయలతో కూర, ఉడికించిన గుడ్డు, మంగళవారం అన్నం, సాంబారు, కూరగాయలతో కూర, బుధవారం అన్నం, ఆకుకూర పప్పు, కూరగాయలతో కూర, ఉడికించిఇన గుడ్డు, గురువారం వెజిటబుల్ బిర్యానీ, కూరగాయలతో కూర, శుక్రవారం అన్నం, సాంబారు, కూరగాయలతో కూర, గుడ్డు, శనివారం అన్నం, ఆకుకూర పప్పు, కూరగాయలతో కూరలు పెట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు వంట కార్మికులకు వేతనం నెలకు కేంద్ర ప్రభుత్వం రూ.1000, రాష్ట్ర ప్రభుత్వం రూ.2000 మొత్తం 3000చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. పాఠశాలల్లో విద్యార్థులకు వండిపెడుతున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు 1నుంచి 5తరగతుల విద్యార్థులకు రూ.5.45, ఆరు నుంచి పది విద్యార్థులకు రూ.8.17, కోడి గుడ్డుకు రూ.5చొప్పున అదనంగా చెల్లిస్తోంది.

**ధరలు విపరీతంగా పెరిగాయి..**
**లక్ష్మీ, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు**

కూరగాయలు, ఉప్పు, పప్పు, నూనె, కిరాణా సరకుల ధరలు విపరీతంగా పెరిగాయి. పిల్లల సంఖ్యను బట్టి రోజూ దుకాణాల్లో అప్పు చేసి సరకులు తెచ్చి వంట చేస్తున్నాం. బిల్లులు మాత్రం ప్రభుత్వం నుంచి నెలానెలా రావడం లేదు. డబ్బు వచ్చినా సరిపోక చేతి నుంచి కట్టాల్సి వస్తోంది. అవి కూడా నెలల తరబడి ఆలస్యంగా ఇస్తున్నారు. భోజన చార్జీలు, వేతనాలు పెంచి మాకు న్యాయం చేయాలి.

# స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం అదే

### మంత్రి నారా లోకేశ్

స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని, యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్ బుధవారం నాడు సమీక్షించారు.

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ చేయకుండా కేవలం సెన్సస్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, ప్రీ ఎసెస్ మెంట్ కూడా వేగంగా పూర్తిచేయాలని అన్నారు. సెన్సస్ తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని తెలిపారు. బేసిక్ ఎసెస్ మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్లు అధికారులు చెప్పారు.

ఎన్యుమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వారు తెలిపారు. సెన్సస్ పూర్తయిన తర్వాత జె.పాల్ సంస్థ ద్వారా ఎనలిటిక్స్ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. స్కిల్ సెన్సస్ తర్వాత పూర్తిస్థాయి సమాచారాన్ని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అందుబాటులోకి తెస్తే వారికి అవసరమైన వారిని రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.

రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఏవిధమైన సిబ్బంది అవసరమో తెలుసుకోవాలని, సంబంధిత అర్హతలుగల అభ్యర్థుల సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచాలన్నారు. సెన్సస్ డాటాను లింక్డ్ ఇన్, నౌకరీ. కామ్, జాబ్ ఎక్స్ తదితర సంస్థలకు అనుసంధానిస్తే ఆయా ఏజన్సీల ద్వారా కూడా ఉద్యోగావకాశాలు లభిస్తాయమని మంత్రి తెలిపారు. ఉద్యోగార్థుల కచ్చితమైన సమాచారం కోసం పీఎఫ్, ఈఎస్ఐ, జీఎస్టీ వంటి శాఖల సమాచారాన్ని కూడా ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు.

స్కిల్ డెవలప్ స్పెషల్ ప్రాజెక్టులపైనా మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. ట్రైన్ అండ్ హైర్ ప్రాతిపదికన వివిధ యూనివర్సిటీల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఐబిఎం, మైక్రోసాఫ్ట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు అధికారులు తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి, నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. దీనిపై ఇప్పటికే ఎల్ అండ్ టి సంస్థతో చర్చలు జరుపుతున్నట్లు అధికారులు వివరించారు.

రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్దఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరగనున్నందున నిర్మాణరంగానికి సంబంధించిన కంపెనీలను రప్పించి శిక్షణ ఇప్పించాలని మంత్రి సూచించారు. ఓంక్యాప్ ద్వారా విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని అన్నారు.

ముఖ్యంగా జర్మనీలో నర్సింగ్ స్టాఫ్ కు డిమాండ్ ఉన్నందున ఆ లాంగ్వేజ్ లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాలసీకి లోబడి అమరావతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# టీడీపీలో రెట్టించిన ఉత్సాహం.. పార్టీ కేడర్‌కు చంద్రబాబు అభినందనలు

**నామినేటెడ్ పదవులు ఇచ్చాం..**

"అన్ని విధాలా దెబ్బతిన్న ఏపీని గాడిన పెడుతూనే టీడీపీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చామని గుర్తుచేశారు. సరైన మనిషి...సరైన చోట ఉంచుతామన్న మాటకు కట్టుబడి పార్టీ కోసం శ్రమించిన వారిని పదవుల్లో నియమిస్తున్నాం. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా మొన్నటి ఎన్నికల్లో టీడీపీ శ్రేణులు కష్టపడి పని చేశారు. అయినా భయపడకుండా పోరాటం చేయడం వల్ల 57 శాతం ఓట్లతో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి విజయం సాధించింది. ఓడిపోయిన 11 సీట్లు కూడా అతి తక్కువ మెజారిటీతోనే. కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకొచ్చాం. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం. కొద్ది రోజుల్లోనే సాగునీటి సంఘాలు, కో-ఆపరేటివ్ ఎన్నికలు జరగనున్నాయి. వీటిల్లో కూడా కూటమి అభ్యర్థులే విజయం సాధించేలా పని చేయాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.

**పార్టీ సభ్యత్వలో ఇదొక చరిత్ర..**

"పార్టీ సభ్యత్వాన్ని గత నెల 26న ప్రారంభించాం... ఇప్పటికి 52.45 లక్షల మంది కార్యకర్తలు సభ్యత్వం తీసుకున్నారు. ఇదొక చరిత్ర. రాజంపేట, కుప్పం, కళ్యాణదుర్గం, పాలకొల్లు, ఆత్మకూరు, మంగళగిరి, కనిగిరి, కోడూరు, వినుకొండ, కావలి నియోజకవర్గాలు టాప్ 10లో ఉన్నాయి. అక్కడి నాయత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. సభ్యత్వాల నమోదుపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని లక్ష్యం దిశగా తీసుకెళ్తున్న మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్నా. రోజుకు వేలాదిగా సభ్యత్వాలు నమోదువుతున్నాయి. తెలంగాణలో కూడా సభ్యత్వ నమోదు వేగం పుంచుకుంటోంది. రూ. లక్షతో శాశ్వత సభ్యత్వ విధానం మొదటిసారి తెచ్చాం. దీనికి కూడా అనూహ్యమైన స్పందన వస్తోంది. శాశ్వత సభ్యత్వ రుసుం ద్వారా వచ్చే వాటితో నిరుపేద కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటాం. గతంలో రూ.100లతో రూ.2 లక్షలు బీమా ఉండేది... ఇప్పుడు దాన్ని రూ.5 లక్షలకు పెంచాం. రాబోయే రోజుల్లో కార్యకర్తలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకొస్తాం" అని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

**వారికి చట్టపరంగా శిక్షపడేలా చేస్తాం..**

"ఐదేళ్లలో పార్టీ కేడర్ కు రూ.140 కోట్లు బీమా, ఆరోగ్యం, విద్య కోసం సాయం అందించాం. టీడీపీ బలోపేతానికి అన్ని ఆర్గనైజేషన్లలో పార్టీ నాయకత్వాన్ని నియమిస్తాం. రోడ్ల మరమ్మతులకు రూ.14 వందల కోట్లు మంజూరు చేశాం. సంక్రాంతి నాటికి ఏపీలో ఎక్కడా రోడ్లపై గుంతల్లేకుండా చేస్తాం. యువతకు ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమే. ప్రజలను చైతన్యవంతం చేస్తూ మనం చేస్తున్న మంచి కార్యక్రమాలను వివరించాలి. ఇది సంక్షేమానికి పెద్ద పీట వేసే ప్రభుత్వం. అభివృద్ధికి నాంది పలుకుతున్నాం. సుపరిపాలనకు ప్రాధాన్యతనిస్తున్నాం. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తప్పులు చేసిన వారిని చట్టపరంగా శిక్షపడేలా చేస్తాం. గత ఐదేళ్లు విచ్చలవిడితనంతో ఎక్కడికక్కడ భూ సమస్యలు సృష్టించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తాం" అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

# నారా లోకేశ్ ను అభినందించిన సీఎం చంద్రబాబు

ఆ ప్రకారమే... కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులిచ్చామని స్పష్టీకరణ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వల్ప వ్యవధిలోనే 52 లక్షల టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయించడంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను అభినందించారు. సభ్యత్వ నమోదులో తొలి 10 స్థానాల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులను కూడా అభినందించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి వారి కష్టానికి తగిన గుర్తింపును ఇచ్చామని అన్నారు. సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామని చెప్పామని, చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు.

ఇక, కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకువచ్చామని చంద్రబాబు వెల్లడించారు. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. త్వరలో సాగునీటి సంఘాలు, సహకార సంఘాల ఎన్నికలు ఉన్నాయని... ఈ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కృషి చేయాలని చంద్రబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.


భవిష్యత్తులో కార్యకర్తలను ఆర్థికంగానూ, రాజకీయంగానూ పైకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గడచిన ఐదేళ్లలో పార్టీ క్యాడర్ బీమా, ఆరోగ్యం, విద్య కోసం రూ.140 కోట్ల మేర సాయం అందించామని వెల్లడించారు.

**సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తాం**

రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ.1,400 కోట్లు మంజూరు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తామని చెప్పారు. యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకెళుతున్నామని వివరించారు.

మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పులు చేసేవారికి చట్టపరంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. గత ఐదేళ్లు విచ్చలవిడిగా ఎక్కడిక్కడ భూ సమస్యలు సృష్టించారని చంద్రబాబు ఆరోపించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తామని చెప్పారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా నిత్య కైంకర్యాలు



**భువనగిరి** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నిత్య పూజలు, సత్యదేవుని వ్రతాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు శివాలయంలో పర్వతవర్థిని రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధాన ఆలయంలో స్వామి అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొల్పిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభూవులు, సువర్ణ ప్రతిష్టమూర్తులను అభిషేకించి తులసి దళాలతో సహస్రనామార్చనలు నిర్వహించారు. కొండకింద వ్రత మండపాల్లో సత్యదేవుని వ్రతాలు, కార్తీక మాసం పురస్కరించుకొని కొండపైన ఉత్తర ఎదురుగా శివాలయం, కొండకింద లక్ష్మీపుష్కరిణి సత్యదేవుని వ్రత మండపాలు వైకుంఠ ద్వారం వద్ద మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ప్ర?ధానాలయం అష్టభుజి ప్రాకార మండపంలో స్వామి అమ్మవారిని అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం చేపట్టి గజవాహన సేవలో ఊరేగింపు విశ్వక్సేనుడి తొలి పూజలతో నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలు ఆగమ శాస్త్రరీతిలో కొనసాగాయి. ముఖ మండపంలో దర్బారు సేవోత్సవం నిర్వహించిన అర్చకులు అంలంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు జరిపారు. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు కొన సాగాయి. శివాలయంలో పర్వతవర్థిని రామలింగేశ్వర స్వామికి రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.30,79,967ల ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ భాస్కర్‌రావు తెలిపారు.

# తొందరపడి దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు: నాదెండ్ల మనోహర్



ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.1,100 కోట్ల మేర ధాన్యం కొనుగోలు చేశాం. గత సంవత్సరం గత ప్రభుత్వం చేసిన కొనుగోలుతో పోల్చుకుంటే 100 శాతం కొనుగోలు పెరిగింది. రైతు నుంచి ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే 24 గంటల నుంచి 30 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమవుతుంది. కల్లాల వద్ద రైతు నుంచి ధాన్యం కొనుగోలు కోసం లారీలు,గోతాలు, హమాలీలు కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించాం.

గతంలో జీపీఎస్ విధానం ఉండేది. ఎక్కడైతే జీపీఎస్ విధానం ఉందో ఆ నిబంధనను కూడా తొలగించమని చెప్పాం. ఐదు జిల్లాల్లో వాతావరణ ఇబ్బందులు కారణంగా జీపీఎస్ తో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని, రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో ఆదేశాలు ఇచ్చాం.

అనేక ప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ అద్భుతంగా జరుగుతుంది. ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే రైతు ఖాతాలో నగదు జమ కావడంతో రైతులు చాలా ఆనందంగా ఉన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో ధాన్యం కొనుగోలుపై రైతులకు మేలు జరిగేందుకు అనేక సంస్కరణలు చేశారు. రైతులు తమ మొబైల్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(%ూ×%) ఉపయోగించి వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్మకం జరపవచ్చు. ఎప్పుడు అమ్ముకోవాలో కూడా తానే నిర్ణయించుకోవచ్చు... నమ్మకంతో ప్రభుత్వానికి ధాన్యం అమ్మి రైతులు మద్దతు ధర పొందాలి" అని సూచించారు.

# ప్రధాని మోదీని కలిసిన
## తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు



ప్రధాని నరేంద్రమోదీని తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిశారు. వారితో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కూడా ఉన్నారు. వారు ప్రధాని మోదీకి శాలువా కప్పి సత్కరించారు. ఎంపీలను, ఎమ్మెల్యేలను ప్రధాని ఆప్యాయంగా పలకరించారు. వారితో వివిధ అంశాలపై మాట్లాడారు.

ప్రధానిని కలిసిన వారిలో ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు రాజాసింగ్, కాటిపల్లి వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు. మోదీ ఈ సందర్భంగా రాజాసింగ్‌ను తన దగ్గరకు పిలిచి భుజం తట్టారు.

# అధికారులు నిద్రపోతున్నారా

నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటనపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తీవ్రమైన అంశమని పేర్కొన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. అధికారులు నిద్రపోతున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలో మూడుసార్లు భోజనం కలుషితమైతే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా? అని నిలదీశారు.

అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమన్న న్యాయస్థానం.. ప్రభుత్వం ఈ ఘటనలను సీరియస్‌గా తీసుకోవడం లేదని మండిపడింది. హైకోర్టు ప్రశ్నలపై స్పందించిన ప్రభుత్వ న్యాయవాది వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని చెప్పారు. ఆయన స్పందనపైనా న్యాయస్థానం మండిపడింది. వివరాల సేకరణకు వారం రోజులు ఎందుకని ప్రశ్నించింది. ఆదేశాలు ఇస్తే కానీ పనిచేయరా? అని ఆగ్రహం వ్యక్తం చేసింది.

# మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి...

వెంటనే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

"ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి భారీ మెజారిటీ సాధించింది. మంగళవారం (నవంబర్ 26)తో అసెంబ్లీ గడువు ముగిసింది. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. ఇప్పటి వరకూ సీఎం ఎవరో కూడా నిర్ణయం తీసుకోలేదు. అలాంటప్పుడు ప్రభుత్వం ఏర్పాటు ఎలా సాధ్యమవుతుంది. శాసనసభ పదవీకాలం ఈ నెల 26తో ముగిసింది కనుక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి" అని సంజయ్‌రౌత్ అన్నారు.

ఇదిలాఉంటే.. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి బంపర్ మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గాను ఈ కూటమి 230 స్థానాలను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 132, శివసేన 57, ఎన్‌సీపీ 41 స్థానాలు గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వ ఏర్పాటు కోసం మంగళవారం సీఎం ఏక్‌నాథ్ షిండే తన పదవికి రాజీనామా చేశారు. ఇప్పుడు ఢిల్లీ పెద్దలు మహారాష్ట్ర తదుపరి సీఎంను నిర్ణయించడం కోసం తర్జనభర్జన పడుతున్నారు.

# వివాహ వేడుకలో విషాదం

**కోసిగి,** కోసిగి మండలంలోని సజ్జలగుడ్డం గ్రామంలో వివాహ వేడుకలో బుధవారం విషాదం చోటు చేసుకుంది. పెళ్లి పూర్తయి మెరవణి కోసం ఏర్పాటు చేసిన డీజే వాహనం కింద పడి మనోజ్(7)అనే బాలుడు మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాలు... సజ్జల గుడ్డం గ్రామానికి చెందిన ఆర్లబండ నాగేష్ కుమారుడు బసవరాజు వివాహం బుధవారం ఉదయం జరగడంతో రాత్రి 8 గంటలకు మెర వణి నిర్వహించారు. కౌతాళం మండలం ఎరిగేరి గ్రామానికి చెందిన వివాహ గుర్రాల బండి, డీజే వాహనాలను తీసుకువచ్చారు. ఈ క్రమంలో వాహనాలు అదుపుతప్పి వెనుక వైపు నుంచి బాలుడు కురువ మనోజ్‌పైకి వెళ్లాయి. దీంతో బాలుడి తలభాగం దెబ్బ తిని అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో కోపోద్రిక్తులైన బాలుడి కుటుంబ సభ్యులు పెళ్లి వాహనాల అద్దాలను ధ్వంసం చేశారు. ఈ ఘటనతో డ్రైవర్లు, వాహన యజమానులు అక్కడి నుంచి పరారయ్యారు. కొద్దిసేపు గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. సమా చారం తెలుసుకున్న ఎస్ఐ చంద్రమోహన్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

బాలుడి మృతికి కారణమైన పెళ్లి వాహనాలను కోసిగి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాలుడి తల్లిదండ్రులు గోరంట్ల చంద్ర, శారదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. కాగా బాలుడు స్థానికంగా ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నాడు.

# రెండవ రోజు కొనసాగిన యస్.జీ.యఫ్ రాష్ట్ర స్థాయి అండర్ -19 ఫెన్సింగ్ బాల బాలికల ఎస్ జి ఎఫ్ క్రీడలు.






## క్రీడాకారులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలి: టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు

**నంద్యాల ప్రతినిధి నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** యస్.జీ.ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 19 బాల బాలికల ఫెన్సింగ్ క్రీడలు రెండవ రోజు నంద్యాల పట్టణంలోని స్థానిక పద్మావతి నగర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియం నందు నంద్యాల జిల్లా అండర్ 14/ 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహ కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో కొనసాగాయి. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి మరియు ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాజు, అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కర్నూలు కార్యదర్శి హర్షవర్ధన్, ఫెన్సింగ్ ఎస్ జి ఎఫ్ స్టేట్ అబ్జర్వర్ భవాని , సీనియర్ అడ్వకేట్ వెంకటరమణ,ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్ లు అతిథులుగా హాజరయ్యారు. ముందుగా వీరు రెండవ రోజు క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వెదుర్ల రామచంద్రరావు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గెలుపోటములు సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వంలో క్రీడా రిజర్వేషన్ లు 2 శాతం నుండి 3 శాతం పెంచడం హర్షణీయమన్నారు. క్రీడాకారులు ఈ రిజర్వేషన్ సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సాయంత్రం బాలుర షాబర్,ఫాయిల్ టీం ఈవెంట్లలో విజేతలకు మెడల్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పీ.రెడ్డి,

ఎస్.టి.యు నంద్యాల మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, నంద్యాల జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్ర, దండే నాగరాజు ఏ.పీ.పీ.ఈ.టి అండ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రధాన కార్యదర్శి రవికుమార్, టోర్నమెంట్ టెక్నికల్ అడ్వైజర్ విశ్వనాథ్, కవి సాహితీవేత్త శివరామిరెడ్డి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఫెన్సింగ్ కోచ్ లు మహేష్, లక్ష్మణ్ సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు క్రిష్ణయ్య , రాంబాబు,సోలమన్ , సుంకన్న, రాజశేఖర్, భరత్ రెడ్డి,సురేష్ నాయుడు, ఓబులేసు,రాజేష్,దాసు, చంద్రావతమ్మ, కవిత, రేణుక, శశికళ, భారతి, రాణెమ్మ, శివమ్మ , భూషమ్మ, సుమలత, శాప్ ఫెన్సింగ్ కోచ్ లు నాగ చిరంజీవి, ప్రతాప్, రాఘవ కార్తీక్, సంగీత్ బాబు మరియు వివిధ జిల్లాల కోచ్ లు మేనేజర్ లు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవనాన్ని ప్రారంభం చేసి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే.

**పాములపాడు నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** పాములపాడు మండలంలోని, ఎస్సీ కాలనీలో నూతన నిర్మించిన అంగన్వాడి కేంద్రం భవనాన్ని నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త.జయసూర్య రిబ్బన్ కటింగ్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్యకు పాములపాడు లో అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని కోరుతూ జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు నల్లమల.అబ్రహం, ఇస్కాల గ్రామంలోని భవనాసి వాగుపై వంతెన నిర్మించాలని కోరుతూ టిడిపి నాయకుడు ఎం.జాన్ బాబు లు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.

అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్) నుండి వచ్చిన పాములపాడు మండలంకు చెందిన ఎమ్.గఫూర్ కి 1,13,706/-రూపాయల చెక్కును నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాంధ్ర. సురేంద్రనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి,తిమ్మారెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ %డ% మండల టిడిపి నాయకులు జి. హరి ప్రసాద్ యాదవ్, పాములపాడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్.అబ్దుల్ హాఫీస్, భానుముక్కల బండ్లమూరి.వెంకటేశ్వరరావు, జూటూరు నాయిని మధు, పాములపాడు సి.గోవిందు, సిడిపిఓ- కోటేశ్వరమ్మ, ఎంపీపీ- టీ.సరోజినీ వర్ధినియా, ఎంపీడీవో- యన్. చంద్రశేఖర్, పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ నాగలక్ష్మి దేవి,ఎంఈఓ- బాలాజీ నాయక్, డిటి-పఠాన్ బాబు, గ్రామ సర్పంచ్ మేకల భాగ్యమ్మ, ఎంపీటీసీ- నల్లమల రమాదేవి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపిఎం- విమలమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగ శేషులు,శివ శంకర్ స్వామి, మిట్టకందాల భీమశంకర్, రఘురామిరెడ్డి, నబిసా, ఏం. రాజశేఖర్,



ఎం.భాస్కర్, వేంపెంట నాగేశ్వర్ నాయక్, ఎన్. స్వాములు, అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడి వర్కర్లు శివలక్ష్మి, నాగమణి, నాగమద్దమ్మ, పోలీస్ సిబ్బంది, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## డోన్ ఏరియా ఆసుపత్రిలో తుంటి ఎముక శాస్త్ర చికిత్స విజయవంతం



**పల్లె వెలుగు న్యూస్ , నవంబర్ :27** డోన్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఉదయం మొట్టమొదటిసారి చేసిన తుంటి ఎముక శాస్ర చికిత్స విజయవంతం చేశారు. పేషంటు మద్దమ్మా కుటుంబ సభ్యులు వైద్యులు సూపర్డెంట్ హనీఫ్ , ఆర్థోపెటిక్ గౌస్ బాషా లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సమస్యలు ఉండి ఖర్చు భరించలేని వారు ఎవరైనా ఉంటే డోన్ ఏరియా ఆసుపత్రి లో చికిత్స చేయించుకొనవలెనని సూపర్డెంట్ హనీఫ్ తెలిపారు.

## తాటిపాడు గ్రామానికి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి. గ్రామ సర్పంచ్ లక్ష్మీ దేవమ్మ



**జూపాడుబంగ్లా నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** మండల పరిధిలోని తాటిపాడు గ్రామానికి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని బుధవారం తాటిపాడు గ్రామ సర్పంచ్ వంగల లక్ష్మీదేవమ్మ ఆధ్వర్యంలో హైవేపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటిపాడు గ్రామానికి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, లక్ష్మణ గౌడ్, వీరారెడ్డి, పెద్ద భాష, మహబూబ్ బాషా,మహేష్, రామారావు, నారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే... టిడిపి పార్టీకి బలం... ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,

### కార్యకర్తల సంక్షేమ భివృద్ధి టిడిపి ధ్యేయం, కార్యకర్తలకు భరోసా నిచ్చే సభ్యత్వంతో పార్టీని బలోపేతం చేయండి, నియోజకవర్గంలో 5 నెలల్లోనే20,కోట్లు అభివృద్ధి పనులకు శ్రీకారం, విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా,

**ఆత్మకూరు నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** తెలుగుదేశం పార్టీ పుట్టిందే కార్యకర్తల కోసమని వారి సంక్షేమ భివృద్ధికి కృషి చేస్తూ వారికి వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పార్టీకి బలం కార్యకర్తలేనని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు, బుధవారం పట్టణంలోని ఏం ఏం గార్డెన్ లో శ్రీశైలం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశాన్నినిర్వహించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మూలం కార్యకర్తలేనని వారి సంక్షేమభివృద్ధికి పార్టీ ఎనలేని కృషి చేస్తుందని అన్నారు, కార్యకర్తల బడుగు బలహీన సంక్షేమాభివృద్ధి కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ అని అన్నారు, పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని వారిని గౌరవించి అండగా నిలుస్తుందని అన్నారు, కార్యకర్తలతో పాటు వారి కుటుంబానికి భరోసానిస్తూ అండగా నిలిచేందుకు చంద్రబాబు నాయుడు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు, వైసిపి పాలనతో విసుకు చెందిన రాష్ట్ర ప్రజలకు సూపరి పాలన అందించేందుకు అలు పెరగని పోరాటం చేస్తున్న చంద్రబాబు నాయుడుకు ప్రతి ఒక్కరు రుణపడి ఉండాలని ఇచ్చిన టార్గెట్ మేరకు ప్రతి కార్యకర్త సభ్యత్వాలు నమోదు చేసి ఆయన రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, ప్రజల్లో గుండెల్లో నిలిచేలా పనులు చేసి పార్టీని బలపరచాలని అన్నారు, వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని అధికారుల్లోకి వచ్చిన ఐదు నెలల లోని 20 కోట్ల అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందని పనులు తీసుకున్నవారు కూడాత్వరితగతినపనులుపూర్తి చేయాలని అన్నారు, కార్యకర్తల ప్రతి అడుగు ప్రతి ఆలోచన ప్రజా సంక్షేమమై ఉండాలని అదే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని అన్నారు, సంక్షేమ పథకాలతో పాటు పార్టీని బలపరిచే సభ్యత్వాన్ని నమోదు చేయడంలో చురుగ్గా పాల్గొని అనుకున్న టార్గెట్ ను పూర్తి చేయాలని అదే మనమంతా చంద్రబాబుకు ఇచ్చే గౌరవం అని అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బన్నూరు రామలింగారెడ్డి, యుగంధర్ రెడ్డి,వంగాలశివరామిరెడ్డి,వేణుగోపాల్ కళిముల్లా షాబుద్దీన్ శివప్రసాద్ రెడ్డి నాగూర్ ఖాన్ కొప్పు రపురవి ప్రసాద్, నియోజకవర్గ మండల స్థాయి నాయకులు పొదుపు మహిళలుకార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు,




## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం... బాల్య వివాలహాలు అరికట్టండి




**జూపాడుబంగ్లా నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రంలోని అరుణోదయ మరియు కీర్తి గ్రామ సంఘాల ఆధ్వర్యంలో బాల్య వివాహాలు చేయటం చట్ట వ్యతిరేకతమైన చర్య అని ప్రతిజ్ఞ చేయించారు మైనర్ బాలికలకు వివాహం చేయుట వలన వారి జీవన శైలి పూర్తిగా మారిపోతుందని వెలుగు సీసీలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీసీలు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట వ్యతిరేక నేరమని, బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాల్య వివాహాలు జరగడం చాలా బాధాకరం అన్నారు . బాల్య వివాహాల వల్ల అమ్మాయిలు, అబ్బాయిల జీవితం నాశనం అవుతుందని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. వివాహాలు చేయడం వల్ల వారి జీవితాన్ని చిదిమే స్తున్నారన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 ఏళ్లు అబ్బాయికి 21 ఏళ్ల లోపు వారికి వివాహం చేయడం నేరమని అన్నారు. చిన్నతనంలో వివాహాలు చేయడం వల్ల పిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోయే అవకాశం ఉందని గాక అనేక రకాల మానసిక శారీరిక సమస్యలు తలెత్తుతాయని, పోషకాహార లేమి ఏర్పడి రక్తహీనత సమస్య తలెత్తుతుందని అన్నారు. చిన్నతనంలో గర్భం ధరించడం వల్ల గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. బాల్య వివాహము ఆపడానికి హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి. గాంధీ, బి. విజయలక్ష్మి, కే. దస్సింగ్ నాయక్,జీ దేవ పాల్, బి నాగేశ్వరరావు,వివో ఏలు తిమ్మరాజు, పి. గోపాల్, సుమలత, గ్రామ సంఘం ఓబీలు పొదుపు మహిళలు, పాల్గొన్నారు.



## వివాహా వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** నందికొట్కూరు పట్టణంలోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు కాటేపోగు ఏసన్న , చంద్రకళ దంపతుల కుమారుడు రంజిత్ , చరిత వివాహ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వదువరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాంధ్ర సురేంద్ర నాథ్ రెడ్డి,లాయర్ భాస్కర్, కౌన్సిలర్ చిన్న రాజు,టీడీపీ నాయకులు నిమ్మకాయల మోహన్, 22వ ఇంచార్జ్ కళాకర్, కాటేపోగు రాజ్ కుమార్, ఒకటో వార్డ్ ఇంచార్జ్ వంశీ, చిన్న నాగరాజు, ప్రేమ్, లాలు, చిన్న వంశీ,మల్లపు అడివప్ప, ఏసన్న, తదితరులు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయాన్ని చేద్దాం.... భూసారాన్ని కాపాడుదాం నరేంద్ర గౌడ్,

### పకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన వరి పంట పరిశీలన,

**ఆత్మకూరు నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** వ్యవసాయం అంటేనే బస్తాల కొద్ది రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడుతూ పంటలను సాగు చేస్తున్నారని దీనివల్ల భూసారం తగ్గి నేల దెబ్బ తినే ప్రమాదం ఉందని భూసారాన్ని కాపాడే పకృతి వ్యవసాయ పద్ధతులను ప్రతి రైతు బాధ్యతగా పాటించాలని ఆర్.వై ఎస్ ఎస్, ఎస్సా ర్పి నరేంద్ర గౌడ్ అన్నారు, బుధవారం మండలంలోని ఎస్ఎన్ తండాలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన రమేష్ నాయక్ వరి ధాన్యాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా నరేంద్ర గౌడ్ మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడి పంటలను సాగు చేయడం వల్ల పెట్టుబడి పెరగడమే కాకుండా దిగుబడి తగ్గిపోతుందని అన్నారు, పంటల సాగులో రసాయనాలను వినియోగించడం వల్ల భూసారం తగ్గిపోయి రాను రాను పంట దిగుబడి పూర్తిగా పడిపోయే ప్రమాదం లేక ప లేదన్నారు, పకృతి వ్యవసాయం పద్ధతిలో పంటలు సాగు చేస్తే భూసారం పెరగడమే కాకుండా పెట్టుబడి తగ్గి దిగుబడి పెరుగుతుందన్నారు, ఈ ధాన్యాన్ని తినడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు, ఈ ధాన్యానికి మార్కెట్లో మంచి ధర ఉంటుందన్నారు, అలాగే వరి గట్లపై ఇతర ఆకుకూరలు ఇతర టీగజాతి కూరగాయలు కంది పసుపు పండ్లు మొక్కలు పెంచడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ నాగరాజు,మహబూబ్ బాషా, విజయకుమార్ నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు,



# డిసెంబర్ 12న నంద్యాలలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్

### -టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి
### - 12 విభాగాలలో పోటీలు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్ )**:ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో డిసెంబర్ 12వ తేదీ నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో టోర్నమెంట్ బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల జిల్లా క్రీడాభారతి అధ్యక్షులు,శాంతినికేతన్ విద్యాసంస్థల సలహాదారు సుధాకర్, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 12వ తేదీన జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ నీర్యాంకింగ్ టోర్నమెంట్ లో 12 వివిధ వయసు కేటగిరీలలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందే వారు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్ర జట్టులో అవకాశం కల్పించబడుతుందన్నారు.



ఈనెల 6వ తేదీ లోపు ఎంట్రీలను ఆంధ్ర చెస్ అసోసియేషన్ వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. వయసు ధ్రువీకరణ పత్రాలు కూడా సమర్పించాలన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ట్రోఫీలు,పతకాలు అందజేయడం జరుగుతుందని,నంద్యాల ప్రాంత చదరంగం క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, నంద్యాల క్రీడా భారతి కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచడానికి గ్రామీణ విత్తనోత్పత్తి పథకం...

**వెలుగోడు నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్**

వెలుగోడు మండలం బోయరేవుల గ్రామంలో ఏవో పవన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో గ్రామ విత్తన ఉత్పత్తి పథకం గురించి నంద్యాల డిఆర్సి ఏవో హేమలత వివరించారు. వారు మాట్లాడుతూ రైతులు తామే స్వయంగా విత్తనాలను ఉత్పత్తి చేసుకోవాలని, గ్రామానికి కావలసిన విత్తనం గ్రామ స్థాయిలోనే తయారు చేసుకోవాలని ఆమె తెలిపారు.

ఏవో పవన్ కుమార్ మాట్లాడుతూ వెలుగోడు మండలంలోని బొయిరేవుల వేల్పనూరు వెలుగోడు గ్రామాల్లో ఖరీఫ్ 2024న వరి పంట సీడ్ విలేజ్ ప్రోగ్రాం గ్రామ విత్తన ఉత్పత్తి పథకం అమలు చేస్తున్నామని, క్షేత్ర స్థాయిలో ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచడానికి ఇది అత్యంత ప్రభావవంతమైన మార్గం. సబ్సిడీపై విత్తనాన్ని సరఫరా చేసి సగటు రైతులు వ్యవసాయంలో అత్యంత కీలకమైన విత్తనం మంచి ఉత్పత్తి మరియు ఉత్పాదకతలో కావాల్సిన పెరుగుదలను సాధించడంలో సహాయపడుతుంది. రాయితీపై విత్తనాన్ని సరఫరా చేస్తున్నప్పుడు ప్రధాన లక్ష్యం వైవిధ్యభరితమైన ప్రత్యామ్నాయం మరియు వ్యవసాయ సమాజానికి నాణ్యమైన విత్తనాన్ని అందుబాటులో ఉంచడం అని ఏవో తెలిపారు.

అనంతరం గ్రామీణ ఉత్తరం ఉత్పత్తి పథకం గురించి, వరి నారు యాజమాన్యం మరియు పంట కాలంలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి, పంట అనంతరం పంట నిలువల గురించి రైతులకు అవగాహన కల్పించారు.

విత్తనోత్పత్తిలో ప్రధాన అంశం పంటలో కేళీలను తీయుట, వెన్ను లక్షణాలు, గింజ రంగు, ఆకారం, పరిమాణం మొదలగు లక్షణాల్లో తేడా ఉన్న మొక్కలను సమూలంగా తీసివేయాలని ఏవో హేమలత తెలిపారు.

అనంతరం వరి కోత కోసినప్పుడు నూర్పిడి సమయాల్లో యాంత్రిక కల్తీ అనగా యంత్రాల ద్వారాగాని, మనుషుల ద్వారా పనిముట్ల ద్వారా గాని, ఇతర రకాల గింజలు కలువ కుండా జాగ్రత్త వహించాలి. నూర్పిడి యంత్రాల ద్వారా విత్తన కల్తీ జరుగుతుంది. కావున ఎలాంటి పరిస్థితుల్లోను విత్తనోత్పత్తి చేలలో యంత్రాలను వాడరాదు.




విత్తనాన్ని ఎండబెట్టేటప్పుడు తేమ శాతం 13 శాతాని కి చేరుకునేవరకు బాగా ఎండలో ఎండబెట్టాలి. కల్లాల్లో యాంత్రిక కల్తీ లేకుండా చూడాలి.

విత్తన నిల్వకు బాగా శుభ్రం చేసిన గోనె సంచులను లేదా కొత్త సంచులను మాత్రమే ఉపయోగించాలి. అలాగే నిల్వ చేసేటప్పుడు అధిక తేమ శాతం, అధిక ఉష్ణోగ్రతకు గురికాని గాలి, వెలుతురు బాగా తగిలే ప్రదేశాల్లో నిల్వ చేయాలి.

విత్తనాన్ని గాదెల్లో గాని, పాతరల్లోగాని లేదా ఎరువుల సంచుల్లోగాని నిల్వ ఉంచరాదు. విత్తనాన్ని నిల్వ ఉంచిన చోట ఎరువులను గాని, పురుగు మందులను గాని ఉంచకూడదు.

విత్తనోత్పత్తి గ్రామస్థాయిలో లేదా ఒక రైతు సహకార సంస్థ స్థాయిలో చేసేటప్పుడు, ఒక ప్రాంత రైతులందరూ తమకు కావల్సిన విత్తనాన్ని ముఖ్యంగా ఒకే రకానికి చెందినదై ఉండే విత్తనాన్ని ఉత్పత్తి చేయడం మంచిది.

ఈ విధంగా మెళకువలు పాటిస్తే పైన వివరించిన లక్షణాలు గల నాణ్యమైన విత్తనాన్ని రైతులు తమ పొలాల్లో తామే స్వయంగా తయారుచేసుకొని, విత్తనాలు ఖర్చు తగ్గించుకోవడమే కాక, కల్తీ విత్తనాల బారిన పడకుండా తమను తాము రక్షించుకొని, అధిక దిగుబడులను సాధించవచ్చని ఏవో పవన్ కుమార్ తెలిపారు.

గ్రామ సభ అనంతరం క్షేత్రస్థాయిలో గ్రామీణ విత్తన ఉత్పత్తి క్షేత్రాలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, డిఆర్సి ఎఓ హేమలత, ఏఈఓ సుధారాణి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది అర్ఫత్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# రైతుల ఆదాయాన్ని పెంచడంలో సేంద్రియ ఎరువులు కీలకం



### భవిష్యత్ తరాలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడంలో సేంద్రియ వ్యవసాయం ప్రముఖ పాత్ర
### రసాయనిక ఎరువుల ఉత్పత్తిని తగ్గించండి

**ఆళ్లగడ్డ( పల్లె వెలుగు న్యూస్** సేంద్రీయ వ్యవసాయం ద్వారానే భవిష్యత్ తరాలకు సంపూర్ణ ఆరోగ్యం అందించే వారమవుతామని వినూత్న ఆగ్రోటిక్ ఎల్ ఎల్ పి సంస్థ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్, ఏ ఎస్ ఎం మోహన్ కుమార్, ఫిల్ అసిస్టెంట్ ప్రశాంత్ భరత్ లు అన్నారు. బుధవారం నంద్యాల జిల్లా కోయిలకుంట్ల మండలం లింగాల గ్రామంలో వినుత అగ్రోటిక్ ఎల్.ఎల్.పి సంస్థ ఆధ్వర్యంలో రైతన్నలకు సేంద్రియ వ్యవసాయం, సేంద్రియ ఎరువులు ప్రాధాన్యత తదితర అంశాలపైఅవగాహన సదస్సును నిర్వహించారు. సేంద్రియ ఎరువుల ద్వారా వ్యవసాయం పర్యావరణానికి మేలైనదని ఇది కేవలం రైతుల ఆదాయాన్ని పెంచడంలోనే కాకుండా భవిష్యత్ తరాలకు ఆరోగ్యమైన ఆహారాన్ని అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సేంద్రియ ఎరువులు వ్యవసాయ రంగంలో శాశ్వత మార్గంలో నిలబెట్టగలన్నారు.అధిక పంటల దిగుబడి పెంచడానికి రైతన్నలు సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు. "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" సంస్థ రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా



ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి కి 7 రోజుల జైలు శిక్ష

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల పట్టణానికి చెందిన ఎస్.కరీముల్లా, తండ్రి అబ్దుల్ ఖాదర్ అను వ్యక్తి మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినదున పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అతని పై కేసు నమోదు చేసి గౌరవ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా అతనికి గౌరవ కోర్ట్ వారు 7 రోజుల జైల్ శిక్ష విధించగా అతన్ని నంద్యాల జైల్ లో అప్పగించినట్లు నంద్యాల 1 టౌన్ సీఐ జి సుధాకర్ రెడ్డి తెలిపారు.సమాజములో ఎవరైనా మహిళల మరియు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారము కఠినమయిన చర్యలు తీసుకుంటామన్నారు.




## ప్రకృతి పరీక్షన్ అభియాన్ యాప్ లో నమోదు చేసుకోండి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27 .పల్లె వెలుగు న్యూస్** ప్రజలు తమ శరీర ప్రకృతిని తెలుసుకోవడం కోసం దేశ్ కా ప్రకృతి పరీక్షన్ అభియాన్ యాప్ లో నమోదు చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ జి. యశోదర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచ మహాభూతాలు అనగా పృద్వి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము అనే పదార్థాలతో నిర్మించబడినదని... ఇదేవిధంగా ప్రకృతిలో భాగమైన మనిషి శరీరం కూడా ఈ ఐదు పంచ మహాభూతాలతోనే నిర్మితమై ఉంటుందన్నారు. ఈ పంచ మహాభూతాల ప్రభావం వల్ల మనుషుల శరీరాలు వాత, పిత్త, కఫ అనే మూడు రకాల ప్రకృతులలో ఏదో ఒక ప్రకృతిని కలిగి ఉంటాయన్నారు. ప్రకృతి అనగా శరీర, మానసిక తత్వం కొంతమంది శరీరతత్వం వాత ప్రకృతి గాను, కొంతమంది పిత్త ప్రకృతిగాను, కొంతమంది కఫ ప్రకృతిగాను ఉంటాయన్నారు. ఈ ప్రకృతిని బట్టి మనుషులకు జబ్బులు రావడం, రాకపోవడం అనేవి జరుగుతూ ఉంటాయన్నారు. మన శరీర ప్రకృతిని అనుసరించి మనం ఆహారం, జీవనశైలి అలవాటు చేసుకుంటే రోగాలకు దూరంగా ఆరోగ్యంగా ఉండొచ్చు అని భారతీయ వైద్యశాస్త్రమైన ఆయుర్వేదం చెబుతుందని ఆమె తెలిపారు.ఈ విషయాన్ని గ్రహించిన భారత ప్రభుత్వ ఆయుష్ డిపార్ట్మెంట్ వారు దేశమంతా పౌరులు తమ శరీర ప్రకృతిని తెలుసుకోవడానికి కోసం దేశ్ కా ప్రకృతి పరీక్షన్ అభియాన్ అనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దానిలో భాగంగా ఈ నెల 26వ తేదీన భారత ప్రధాన మంత్రి చే" ప్రకృతి పరీక్షణ్" అనే ఒక మొబైల్ అప్లికేషన్ ప్రారంభించారన్నారు. ఈ మొబైల్ ఫోన్ అప్లికేషన్ ద్వారా ప్రజలు తమ తమ శరీర ప్రకృతిని తెలుసుకొని దాని ద్వారా ఆ





ప్రకృతి అనుసరంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఏమి చేయాలి, ఏమి చేయకూడదో తెలుసుకొని జబ్బులు రాకుండా చూసుకోవచ్చు మరియు వచ్చిన జబ్బులు త్వరగా తగ్గేటట్టు చేసుకోవచ్చున్నారు. ఈ శరీరక ప్రకృతిని తెలుసుకోవడానికి కోసం ప్రజలు తమ దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలు, అర్హత కలిగిన ఆయుర్వేద వైద్యులు మరియు దగ్గరలో ఉన్న ఆయుర్వేద కళాశాలలకు తమ స్మార్ట్ ఫోన్ తో వెళితే అక్కడ వైద్యులు ప్రకృతి పరీక్ష అనే మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రకృతి వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రజలు అవకాశాన్ని వినియోగించుకొని దగ్గర్లో ఉన్న ఆయుర్వేద వైద్యశాలలకు స్మార్ట్ ఫోను తీసుకొని పోయి తమ శరీర ప్రకృతి తెలుసుకొని తమ శరీర ప్రకృతికి అనుగుణంగా నడుచుకొని జబ్బులు రాకుండా చూసుకోవాలని నంద్యాల జిల్లా ఆయుష్ డిపార్ట్మెంట్ తరఫున ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, నంద్యాల వైద్యాధికారి డాక్టర్ జి. యశోదర ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి రైతు సంఘం :




**వెలుగోడు : నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్ అన్నారు. బుధవారం వారు వెలుగోడులో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏసురత్నం, అవాజ్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ రఫీ తో సమావేశమై మాట్లాడారు. నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియ ను కలిసి రెండుసార్లు వినతి పత్రాలు అందజేసినట్టు తెలిపారు. కేంద్ర రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో రైతులకు ఇచ్చే మద్దతు ధరపై ప్రజాప్రతినిధులు సరైన నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని అన్నారు. ప్రతి ఏటా 24 శాతం నుండి 25 శాతం ఎరువుల ధరలు పెంచుతున్నారే తప్ప వరి ధాన్యానికి ఇచ్చే మద్దతు ధర తగ్గుతుందని అన్నారు. పెరిగిన ఎరువుల ధరలతో పాటు వరి పంటకు ఇచ్చే మద్దతు ధర పెరగాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని రబి పంటకు సరిపడే విధంగా వరి రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల భీమా ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అన్నారు. అదేవిధంగా వెలుగోడు తెలుగుగంగా జలాశయంలో జూన్ మాసం వచ్చేవరకు ఐదు టీంఎంసిలు నీరు నిల్వ ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల సిఐటియు నాయకులు నాగమోహన్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే



**వెలుగోడు నవంబర్ 27పల్లె వెలుగు న్యూస్** మోత్కూరు ఎంపీటీసీ శ్రీమతి మారంతల ఈశ్వరమ్మ మాజీ సర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి దంపతుల కుమారుడు సురేందర్ రెడ్డి వివాహానికి మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి, మాజి మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి, వైసిపి నియోజకవర్గ సమన్వయ నాయకులు శిల్పా భువనేశ్వర రెడ్డి హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. బుధవారం వివాహ వేడుకలకు వీరితోపాటు వైసీపీ నాయకులు రేగడగూడూరు దేశం తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, సుదర్శన్, ఆత్మకూరు ఏపీపీ అసిఫ్ అలి ఖాన్ ప్రముఖులు హాజరయ్యారు.

**వైసిపి నాయకునికి పరామర్శించిన ఎమ్మెల్యే శిల్పా :**

అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు నాగేశ్వర రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజి ఎమ్మెల్యే శిల్పా చక్ర పాణి రెడ్డి ఆయనను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈయన వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ రంజిత్ భాషని కలిసిన నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాయలసీమ రీజినల్ ఇంచార్జ్ మోపిరి సూర్య ఎరుకుల.

**ఆదోని ప్రతినిధి నవంబర్ 27పల్లె వెలుగు న్యూస్** జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ను ఎరుకుల సూర్య కలసి వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖలలో ఎస్సీ ,ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ని కోరారు ఈ సందర్భంగా మోపిరి సూర్య ఎరుకల మాట్లాడుతూ నిరుద్యోగులైనటువంటి యువతీ యువకులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో వాలంటీర్లుగా పని చేసినటువంటి దళిత గిరిజన యువతీ యువకులు ఇంటర్ డిగ్రీ చదివినటువంటి దళిత గిరిజనులు కేవలం ఐదు వేల రూపాయలకే పనిచేసి ప్రజలకు సేవలందించిన వాలంటీర్లను వ్యవస్థను రద్దు చేయడం సమంజసం కాదు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బ్లాక్ బ్యాక్లాగ్ పోస్టులపై నోటిఫికేషన్ విడుదలదు చేసి నిరుద్యోగ ఎస్సీ ఎస్టీలను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.ముఖ్యంగా ఏపీ.యస్.ఆర్. టీ.సి. లో కాళిగా ఉన్నా బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చెయ్యాలి.ఎప్పుడూ 20 ఏళ్ల క్రితం ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు విడుదల చేసిన గత ప్రభుత్వాలు, అప్పటినుంచి ఇప్పటివరకు కాళీ ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో 54 శాఖల్లో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులపై వివరాలు సేకరణ కోసం ఉన్నత అధికారులకి ఆదేశించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎరుకుల కుశలన్న ప్రధాన కార్యదర్శి మూటా సురేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు సునీల్ కుమార్ మరియు మారిష్, ఎరుకుల రాముడు, ఎరుకుల వెంకటేష్ ఎన్. టీ.ఎఫ్ నాయకులు పాల్గొన్నారు



# శ్రీశైలం రిజర్వాయర్ నుండి విద్యుత్ ఉత్పత్తిని వెంటనే ఆపండి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** ):విద్యుత్ ఉత్పత్తి పేరుతో శ్రీశైలం ప్రాజెక్టు నుండి దిగువకు నీళ్ళు వదలుతున్న అంశంపై బుధవారం నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడారు ఈ సందర్భంగా త్రాగు, సాగు నీటి రక్షణకు రూపొందించిన శ్రీశైలం రిజర్వాయర్ విధివిధానాలను వివరిస్తూ ...

వందలాది టీఎంసీ ల నీళ్ళు శ్రీశైలం దాటి దిగువకు వెళ్ళినప్పటికీ రాయలసీమలోని ప్రాజెక్టుల ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీటిని అందించడంలో రాష్ట్ర జలవనరుల శాఖ విఫలమయిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విమర్శించారు. ఈ వర్ష సంవత్సరంలో జూన్ మొదటి నుండి నేటి వరకు కృష్ణా, తుంగభద్ర నదుల పరవళ్ళతో 1532 టీ యం సి లనదీ జలాలు శ్రీశైలం రిజర్వాయర్ కు చేరాయి. దాదాపు 100 రోజుల పాటు నిరంతర ప్రవాహం కొనసాగినప్పటికీ కృష్ణా, పెన్నా జలాల సంరక్షణలో పాలకుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. తెలుగుగంగ, గాలేరు – నగరి, హంద్రీ – నీవా, వెలుగొండ ప్రాజెక్టుల నిర్మాణాలకు, నీటి వినియోగానికి రాష్ట్ర విభజన చట్టం అనుమతులు ఇచ్చిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ నేటికి కూడా ఆయా ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టకు నీరు లభించడం లేదని ఇది జలవనరుల శాఖ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. సుమారు 885 టీ యం సిల కృష్ణా నదీ జలాలు సముద్ర గర్భంలో కలిసినప్పటికీ, లక్షల ఎకరాల సాగునీరు, అనేక ప్రాంతాలలో త్రాగునీరు లభించని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.త్రాగునీరు, సాగునీరు అవసరాలు తీరిన తరువాతనే విద్యుత్ శక్తి ఉత్పత్తి చేపట్టాలని రాష్ట్ర విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఈ విధివిధానాలలో ఏ ఒక్కటి కూడా అమలు పరచడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతోందని విమర్శించారు. నీటి పారుదల ప్రయోజనాలను ఏ విధంగానూ భంగం కలగకుండా విద్యుత్ ఉత్పత్తి చేయాలనీ, నాగార్జున సాగర్ ఆయకట్టుకు కేటాయించిన నీటి పరిమాణానికి లోబడే విద్యుత్ ఉత్పత్తి చేయాలని ప్రాజెక్టు అనుమతులలో పొందుపరిచినప్పటికీ వాటిని కాలరాచి నీటిని దిగువకు తోడేయడం శోచనీయమన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ వరకు 150 టీ యం సి ల నీటిని నిల్వ చేసుకునే విధంగా శ్రీశైలం రిజర్వాయర్ లో 854 అడుగుల పైన 60 టీ యం సి ల నీటిని "క్యారీ ఓవర్" గా నిలువ వుంచాలని బచావత్ ట్రిబ్యునల్ స్పష్టంగా పేర్కొందనీ, ఏదైనా అవసరం కోసం విద్యుత్ ఉత్పత్తి చేసిన నాన్ పీక్ అవర్స్ లలో " రివర్సబుల్ అర్బైన్లు " ఉపయోగించి నీటిని తిరిగి శ్రీశైలం రిజర్వాయర్ లోకి ఎత్తిపోసే వెసలుబాటు కూడా వున్న విషయాన్ని ఆయన గుర్తు చేసారు. కృష్ణా, తుంగభద్ర నదులపై నిర్మించిన ప్రాజెక్టులు తుంగభద్ర డ్యాం, జూరాల ప్రాజెక్టు, నాగార్జునసాగర్, పులిచింతల రిజర్వాయర్లు, ప్రకాశం బ్యారేజిలు అన్నీ జలకళలతో ఉంటే కేవలం శ్రీశైలం రిజర్వాయర్ లో మాత్రం నీరు అడుగంటే పరిస్థితి దాపురిస్తోందనీ, ఈ అంశంపై దృష్టి సారించడంలో ప్రభుత్వం విఫలమైనట్లుగా రాయలసీమ సమాజం భావిస్తోందన్నారు. కృష్ణా జలాలను ఒడిసిపట్టి, వాటి సంరక్షణకు చేపట్టవలసిన



కీలక అంశాలను దాటవేస్తూ గోదావరి కృష్ణా నదిని అనుసంధానం చేస్తే రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్ళు ఇస్తామని "ఏమార్చే" మాటలను విస్తృతంగా ప్రచారం చేయడం బాధాకరంగా ఉందన్నారు.పాలకుల అలక్ష్యం వలన వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోక కరువు, వలసలతో సహజీవనం చేస్తున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలుపుదల చేసి, శ్రీశైలం ప్రాజెక్టు విధివిధానాలను కఠినంగా అమలుచేసి శ్రీశైలం రిజర్వాయర్ అడుగంటకుండా కాపాడి రాయలసీమ ప్రాంత త్రాగు, సాగునీటికి ఇబ్బందులు కలుగకుండా కాపాడాలని ప్రభుత్వానికి దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేసారు. సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిళ్లను జయించాలి

**- డాక్టర్ ఓంకారం సింధుజ.**




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27 .పల్లె వెలుగు న్యూస్** నంద్యాల పట్టణంలోని శాంతిరామ్ జనరల్ హాస్పిటల్ మరియు మెడికల్ కాలేజ్ వారి బృందం హెూలీ క్రాస్ గర్ల్స్ హై స్కూల్ నందు విద్యార్థులు మానసిక ఒత్తిళ్ళల గురించి మరియు ప్రముఖ మానసిక వ్యాధుల డాక్టర్ ఓంకారం సింధుజ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఒత్తిడి ఆందోళన వల్ల కీళ్ల , హృదయ , సంబంధిత వ్యాధులు దాడి చేస్తాయని గుర్తించాలని డాక్టర్ ఓంకారం సింధుజ తెలిపారు.నంద్యాల హెూలీ క్రాస్ గర్ల్స్ హై స్కూల్ లో శాంతిరామ్ మెడికల్ కళాశాల బృందం ఆధ్వర్యంలో ఆమె పలు మానసిక వ్యాధులపై అవగాహన కల్పించారు.మానసిక ఒత్తిడి లేని చక్కని జీవనశైలితో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని మానసిక ప్రముఖ వైద్యురాలు డాక్టరు ఓంకారం సింధుజ అన్నారు.హెూలీ క్రాస్ గర్ల్స్ హై స్కూల్ లో బాలికలకు మానసిక వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించి సంపూర్ణ ఆరోగ్యానికి పోషణ వ్యాయామం మానసిక ఆరోగ్యం రోగ నిరోధక వ్యవస్థను అవసరమని డాక్టర్ ఓంకారం సింధుజ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెూలీ క్రాస్ గర్ల్స్ హైస్కూల్ హెడ్మాస్టర్ జే.వి మంజలి, శ్రీనివాసులు రెడ్డి వేదమ్మ కవిత శ్రీవాణి అనురాధ, శాంతిరామ్ మెడికల్ కళాశాల బృందం పిఆర్ఓ లు వై వి రమణ , డి కిషోర్ బాబు లు పాల్గొన్నారు.

## మహానందిలో భక్తుల రద్దీ

**మహానంది,** కార్తీకమాసం సంద ర్భంగా మహానంది ఆలయం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి దైవదర్శనం కోసం వచ్చిన భక్తులతో పాటు అయ్యప్పమాల స్వీకరించిన భక్తులతో కిటకిటలాడింది. ఆలయం ప్రాంగణం లోని కోనేర్లల్లో భక్తులు కార్తీక పుణ్య స్నానాలు ఆచరించిన తర్వాత మహానందీశ్వరుడిని దర్శించుకు న్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు మహానంది క్షేత్ర పరిసరాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి.

## కొనసాగిన ఏసీబీ సోదాలు

**విశాఖపట్నం,** జీవీఎంసీ జోన్-2 కమిషనర్ పొందూరు సింహాచలం నివాసంతోపాటు అతని బంధువుల ఇళ్లలో ఏసీబీ సోదాలు బుధవారం కూడా కొనసాగాయి. తొలిరోజు రూ.రెండు కోట్ల విలువైన ఆస్తులకు సంబంధించిన పత్రాలను గుర్తించిన ఏసీబీ అధికారులు...బుధవారం మరికొన్ని డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కొత్తపేటలోని వియ్యంకుని ఇంట్లో సోదాలు జరిపిన ఏసీబీ అధికారులు...ఆ ప్రాంతంలో సింహాచలానికి అర ఎకరా వ్యవసాయ భూమి ఉన్నట్టు గుర్తించారు. అందుకు సంబంధించిన పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. దానిని 2003లో సింహాచలం కొనుగోలు చేశారు. అలాగే సింహాచలం తన మేనల్లుడు పేరిట శ్రీకాకుళం పట్టణంలో ఒక ఫ్లాట్‌ను 2013లో కొనుగోలు చేశారు. ఆ ఫ్లాట్‌ను తానే కొనుగోలు చేసినట్టు సింహాచలం అంగీకరించారు. ఆ ఫ్లాట్ నెలవారీ అద్దె సింహాచలం అకౌంట్‌కే జమ అవుతున్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. రెండు రోజుల సోదాల్లో రూ.2.5 కోట్లు విలువ చేసే ఆస్తులను గుర్తించామని, వాటి మార్కెట్ విలువ రూ.30 కోట్లు వరకూ ఉంటుందని అంచనా వేస్తున్నట్టు అధికారులు తెలిపారు. సింహాచలాన్ని ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచగా వచ్చే నెల పదో తేదీ వరకూ రిమాండ్ విధించినట్టు డీఎస్పీ బీవీఎస్ నాగేశ్వరరావు తెలిపారు.

## తుఫాను నేపథ్యంలో సహాయ చర్యలకై...

## కంట్రోల్ రూమ్ నంబర్ 0877 2256766

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 26 .పల్లె వెలుగు న్యూస్** తుఫాన్ వలన వర్షాలు కురవనుండడంతో ప్రజలకు సహాయ చర్యలు అందించేందుకు వీలుగా నగరపాలక సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంట్రోల్ రూము నందు 24 గంటలు నగరపాలక సంస్థ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తుఫాను వలన ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూము నంబర్ 0877 2256766 ను సంప్రదించాలని అన్నారు. రెండు రోజుల పాటు వర్షాలు ఎక్కువగా కురవనున్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎటువంటి సహాయక చర్యలకైనా కంట్రోల్ రూము ను సంప్రదించాలని ప్రజలను కోరారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది,



సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు.

## ప్రకృతి సౌందర్యం కలిగిన పర్యాటక ప్రాంతం.. విజయవనం (పుల్లయ్య పార్క్)





### రూ.1.4 కోట్లతో విజయవనం అభివృద్ధి
### కార్తీక వన మహెూత్సవం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, .పల్లె వెలుగు న్యూస్** ...ప్రకృతి సౌందర్యం కలిగిన పర్యాటక ప్రాంతం..విజయవనం (పుల్లయ్య పార్క్) అని,రూ.1.4 కోట్లతో విజయవనం అభివృద్ధి చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.బుధవారం కర్నూలు నగర శివార్లలోని వెంకన్న బావి దగ్గర గల విజయవనం (పుల్లయ్య పార్క్) లో జిల్లా అటవీ శాఖ అధికారి శ్యామల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన మహెూత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయవనం పచ్చదనం,ఆహ్లాదకరమైన వాతావరణంతో అలరారుతోందన్నారు..విజయవనం రూ.1.4 కోట్లతో అభివృద్ధి జరుగుతోందని, ప్రస్తుతం కోటి రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మరో రూ.40 లక్షలతో యోగా పార్క్, పిల్లల ఆటలు ఆడే ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.. ఈ పార్కు ను పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు..పట్టణీకరణ నేపథ్యంలో అటవీ ప్రాంతం తగ్గిపోతోందని, అటవీ శాఖ ఆధ్వర్యంలో నగరవనాలను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు.. ప్రజలు సెలవు సమయాలలో కాలుష్య ప్రాంతాలకు దూరంగా ఉన్న ఇలాంటి ప్రాంతాలకు వచ్చి సమయాన్ని గడపడానికి అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.. నిత్యం పని ఒత్తిడితో గడిపే అధికారులకు మానసిక ప్రశాంతత కూడాఅవసరమన్నారు..అధికారులు ఒత్తిడి ని అధిగమించి, మరింత ఉత్సాహంగా పని చేసేందుకు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతగానో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యాటకులు ప్రకృతి సౌందర్యం కలిగిన విజయవనాన్ని సందర్శించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..

**ఆట,పాటలతో ఉల్లాసంగా గడిపిన అధికారులు**

నిత్యం పని ఒత్తిడి తో ఉండే కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు కాసేపు వాటిని మర్చిపోయి ఆట,పాటలతో ఉల్లాసంగా గడిపారు.., మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, వాలీ బాల్ ఆటల్లో పాల్గొన్నారు..జిల్లా కలెక్టర్ టగ్ ఆఫ్ వార్, వాలీ బాల్ ఆటల్లో, జాయింట్ కలెక్టర్ మ్యూజికల్ చైర్స్ లో అధికారులతో కలిసి ఆడారు.. టగ్ ఆఫ్ వార్, వాలీ బాల్ ఆటల్లో కలెక్టర్ టీం గెలుపొందింది.. తొలుత కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విజయవనం లో మొక్కలు నాటారు... అనంతరం ఉసిరి చెట్టు వద్ద పూజాదికాలు నిర్వహించారు..

కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జడ్పీ సీఈవో నాసర రెడ్డి,

ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఏపీ ఎం ఐ పి పిడి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు..





## అంగన్వాడి, సచివాలయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**ఆళ్లగడ్డ/నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27 .పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నే గ్రామంలో అంగన్వాడి, గ్రామ సచివాలయ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంగన్వాడి కేంద్ర తనిఖీలో భాగంగా పిల్లలకు సంబంధించిన హాజరు నమోదు వివరాలను అంగన్వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు ఎంతమంది ఉన్నారు, రోజు వారికిచ్చే ఆహార మెనూ, వయసుకు తగ్గట్టు పొడవు, బరువు ఉన్నారా లేదా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలకు వచ్చే పోషణ్ అభియాన్ కిట్లను సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో గుడ్లు లేవని కార్యకర్త సమాధానం చెప్పడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ ముందుగానే తెప్పించుకోవాల్సిన బాధ్యత లేదా అని కలెక్టర్ ప్రశ్నించారు. అంగన్వాడి కేంద్రాన్ని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. టాయిలెట్లను పరిశీలిస్తూ ట్యాప్ కనెక్షన్ ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంటి పిల్లలతో ముచ్చటించారు.అనంతరం గ్రామ సచివాలయ కేంద్రాన్ని తనిఖీ చేస్తూ వ్యవసాయ సిబ్బందితో రైతుల బీమా ప్రీమియం చెల్లింపుపై కలెక్టర్ ఆరా తీశారు. గ్రామ సచివాలయ సమీపంలో ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ పంట బీమా ప్రీమియం చెల్లింపు ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సచివాలయ సిబ్బంది అందరూ సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సర్వీసులు గడువులోగా అందించాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారని ఉపాధ్యాయులని ఆరాతీస్తూ శ్రద్ధగా నేర్పించాలని కలెక్టర్ పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు పాఠశాలకు గైరాజరు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు అందుబాటులో వున్న టాయిలెట్లను వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## గుంతలు బూడిచే కార్యక్రమాన్ని పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27 .పల్లె వెలుగు న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన రోడ్లు గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని నంద్యాలలో ఆర్ అండ్ బి అధికారులు నంద్యాల శ్రీనివాస్ సెంటర్ నందు నిన్న రాత్రి చేపట్టడంతో పనులను స్వయంగా వెళ్లి పరిశీలించిన నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ . ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని అలాగే మంత్రి ఫరూక్ సహకారంతో నంద్యాలను నందనవనముగా తీర్చే బాధ్యత తీసుకుంటామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.




## ప్రమాదాలు జరిగితేనేనా అధికారులు స్పందించేది

**-జిల్లా నాయకుడు గాలి రవిరాజ్**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27 .పల్లె వెలుగు న్యూస్** :మహానంది మండలం బుక్కపురం గ్రామంలో మండల విద్యాశాఖ కార్యాలయం ప్రక్కన వున్న అంగన్వాడీ స్కూల్ ప్రభుత్వ స్కూల్ అనుకోని వున్న భవనానికి రంగులు వేసి హంగామా చేశారు.బాగానే వుంది కానీ అక్కడ పాడగొట్టిన భవనపు శిదిలాలు ఇంకా భవనానికి ఇనుప చువ్వలతో వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి స్కూల్ ముందు మట్టిదిబ్బను సరిచేయక పోవడం వలన చిన్నపిల్లలకు ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం వుంది కానీ అధికారుల నిర్లక్ష్యం వలన ఇలాంటి వాటిని వదిలి వేశారు ప్రమాదం జరిగితేనే గాని స్పందించరని గాలి రవిరాజ్ అధికారులను సూటిగా ప్రశ్నించారు.ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేని తరుణంలో అక్కడి పిల్లల తల్లిదండ్రులతో ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామని వారు హెచ్చరించారు.






## కార్తీక వనభోజనాలు

శ్రీశైలం నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్ )కార్తీకమాసోత్సవాల నిర్వహణలో భాగంగా దేవస్థానం (27.11.2024) కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని (కార్తీకవనభోజనాలు) నిర్వహించింది.

ఆలయ ఈశాన్యభాగంలోని రుద్రవనంలో (రుద్రాపార్కులో) ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఈ వనసమారాధనలో (వనభోజనాలలో) శ్రీశైలదేవస్థానం అన్నీ విభాగాల అధికారులు, పలువురు సిబ్బంది కుటుంబసమేతంగా పాల్గొన్నారు.

అదేవిధంగా పలుస్థానిక ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు.

కార్యక్రమములో ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి రుద్రవనములోని ఉసిరిచెట్టుకు సంప్రదాయబద్ధంగా పూజాదికాలు జరిపించబడ్డాయి.

కార్యనిర్వహణాధికారి శ్రీ ఎస్.ఎస్. చంద్రశేఖర ఆజాద్ ఈ పూజాదికాలలో పాల్గొన్నారు.

తరువాత కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ వైదికసంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా మరియు ఆలయ సంప్రదాయాలపై అందరికి అవగాహన కల్పించాలనే భావనతో ఈ వనసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

సంప్రదాయ బద్ధంగా వనభోజనాలు చేయడం వలన విశేషఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయన్నారు.

ఇంకా వారు మాట్లాడుతూ శ్రీశైలమహాక్షేత్రంలో వనభోజనాలు ఆచరించడం వల్ల మరింత ఫలితం లభిస్తుందన్నారు.

శ్రీశైలాన్ని క్షేత్రంగానే కాకుండా గొప్పతీర్థంగా కూడా మన పురాణాలు పేర్కొన్నాయన్నారు. ఈ క్షేత్రం ఎన్నో తీర్థాలకు నిలయమన్నారు. శ్రీశైల మహాక్షేత్రానికి అనాది క్షేత్రం అనే ప్రసిద్ధి ఉందన్నారు. యుగయుగాలుగా ఈ క్షేత్రం ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. భూ మండలానికి నాభిస్థానంగా ఈ క్షేత్రం పేర్కొనబడిందని, అందుకే మనం ఆచరించే వైదిక కార్యక్రమాలు, పూజాదికార్యక్రమాలలో చెప్పే సంకల్పంలో మన ఉనికిని శ్రీశైలక్షేత్రాన్ని కేంద్రంగా చేసుకుని చెప్పడం జరుగుతుందన్నారు..



# పోలీస్ క్వార్టర్స్ ను పరిశీలించిన డి.ఎస్.పి

### సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.: డి ఎస్ పి రవి కుమార్..

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రంలోని శిరివెళ్ల పోలీస్ స్టేషన్ ఆవరణంలో శిథిలావస్థకు చేరినటువంటి పోలీస్ క్వార్టర్స్ ను డిఎస్పీ రవికుమార్ బుధవారం పరిశీలించారు. శిరివెళ్ల పోలీస్ స్టేషన్ లో ఉన్నటువంటి ఆహ్లాదాన్ని పంచే పచ్చదనం పరిసరాల పరిశుభ్రత, క్రీడా సౌకర్యం, విశాలమైనటువంటి మైదానం తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్టేషన్లో ఉన్నటువంటి లాకప్ గదిని రికార్డు గదులను రికార్డులను పరిశీలించి ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ ను అభినందించారు. అనంతరం ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ అధ్యక్షతన డిఎస్పి రవికుమార్, సిఐ వంశీధర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థులు విద్యావంతులు అవగాహన కలిగిన ప్రతి ఒక్కరూ ఈ సైబర్ మోసాల పట్ల కుటుంబ సభ్యులతో పాటు ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించి మోసాలకు గురి కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుత టెక్నాలజీ రంగంలో సెల్‌ఫోన్ వినియోగం పెరిగిపోయింధని ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిదే ఏ పని చేయలేకపోతున్నారని డీఎస్పీ రవికుమార్ పేర్కొన్నారు. బ్యాంక్ ఖాతా, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షనుకు సెల్ నంబర్ అవసరంగా మారిందన్నారు. షాపింగ్ లు, సూపర్ మార్కెట్లకు వెళ్లినప్పుడు సైతం సెల్ నెంబర్లు ఇవ్వడం అన్ లైన్ లావాదేవీలు జరపడాన్ని సైబర్ క్రైమ్ నేరగాళ్లు ఆసరాగా చేసుకొని ప్రజలకు ఏదో ఒక ఆశ చూపి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని వివరించారు.గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఎటిఎం ఫిన్ నంబర్, సివివి నంబరు, బ్యాంకు ఖాతా వివరాలు అడిగితే చెప్పరాదన్నారు. ప్రస్తుతం కొత్త ఎత్తుగడల ద్వారా ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లకు లింకులు పంపి ఇజిగా మని ట్రాన్సఫర్ కు పాల్పడుతున్నట్లు డిఎస్పీ సూచించారు. సైబర్ మోసగాళ్ల వలలో చిక్కి మోసపోయిన వెంటనే 1930 నంబర్ కు కాల్ చేసి సైబర్ పోలీసులను స్థానిక పోలీసులను భాదితులు సంప్రదించాలని తెలిపారు




# సమగ్ర శిక్ష ప్రక్షాళన చేసి అక్రమ టీచర్ల డిప్యూటేసన్లు రద్దు చేయాలి






### రాయలసీమ విద్యార్థి జెఏసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు

కర్నూలు పల్లె వెలుగు న్యూస్ ........సమగ్ర శిక్ష, జిల్లా విద్యాశాఖ కార్యాలయంతో పాటు, వివిధ శాఖలలో వైసీపీ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ పాఠశాలల నుండి డిప్యూటేషన్ పొందిన టీచర్లను తిరిగి పాఠశాలకు పంపాలని రాయలసీమ విద్యార్థి జెఏసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక కర్నూలు నగరంలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ కి ఈ మేరకు రాయలసీమ విద్యార్థి జెఏసి నేతలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి జెఏసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో టీచర్ల ఖాళీల సంఖ్య ఎక్కువగా ఉండటం మూలంగా ఇప్పటికే పాఠశాల విద్య కుంటుపడిందని, విద్యను బోధించే ఉపాధ్యాయులు లేక విద్యార్థుల చదువులు అగమ్య గోచరంగా ఉన్నాయని డిఇఓ దృష్టికి తీసుకెళ్లారు. వార్షిక పరీక్షలు మరీ ముఖ్యంగా 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నా తరుణంలో ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేసన్లు రద్దు చేసి, పాఠశాలలకు తిరిగి పంపి తద్వారా మెరుగైన ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని కోరారు. అలాగే సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయంలో కొంత మంది ఉద్యోగులు అక్రమ మార్గంలో డిప్యూటేషన్ ద్వారా పని చేస్తున్నారని, వారి డిప్యూటేషన్లు తక్షణమే రద్దు చేసి నూతన నోటిఫికేష్ ద్వారా సమగ్ర శిక్ష ఖాళీలను భర్తీ చేయాలని జిల్లా విద్యాశాఖను కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి జెఏసి నేతలు దత్తు యాదవ్, షఫీవుల్లా, కిరణ్ కుమార్, నారాయణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన





కొత్తపల్లి: నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్ నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐ పీ ఎస్ గారిఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ గారి సూచనల మేరకు కొత్తపల్లి కస్తూరిబా స్కూల్ మరియు రాజరాజేశ్వరి స్కూల్ నందు కొత్తపల్లి సబ్ ఇన్స్పెక్టర్ కేశవ గారి ఆధ్వర్యంలోగుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమాలు బుధవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా విద్యార్థులకు డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు,బాలికల సంరక్షణ చట్టం (ఫోక్సో చట్టం). సైబర్ క్రైమ్, రహదారి భద్రత నియమాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు,యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. బాలికలు మహిళలు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఒక్కసారి అలవాటు పడితే అవి మీజీవితాన్ని మరియు మీ చుట్టూ ఉన్న వారి జీవితాలను నాశనం చేస్తాయి. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం

ఇవ్వాలని విజ్ఞప్తి. మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్లను క్లిక్ చెయ్యవద్దు మరియు వ్యక్తిగత సమాచారాన్ని లేదా %ూ% లను ఎవరితోనూపంచుకోకూడదు. మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి,వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు మరియు ఎవరైన మైనర్లు వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేసి వారి తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయాల్సి ఉంటుంది.ద్విచక్ర వాహనంలో ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అనుకోని

సంఘటన జరిగితే వెంటనే డయల్ 100/112 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రతిఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజనిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీయొక్క తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. విద్యార్థి దశ నుండిమంచి క్రమ శిక్షణ కలిగి,చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎం కేశవ గారితో పాటు రాజరాజేశ్వరిఖ

స్కూల్ హెడ్మాస్టర్ వాసుదేవరెడ్డి గారు, కస్తూరిబా స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణవేణి భాయి గారుపాల్గొన్నారు.

## పి ఆర్ టి యు మండల నూతన కార్యవర్గం ఎన్నిక.



వెలుగోడు నవంబర్ 27పల్లె వెలుగు న్యూస్ నంద్యాల జిల్లా వెలుగోడు మండల పి ఆర్ టి యు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ జాన్ బాషా పర్యవేక్షణలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి పీ నూర్ అహ్మద్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా సయ్యద్ మొయినుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా ఎం అబ్దుల్ ఆహాద్ అసోసియేట్ అధ్యక్షుడు గా శ్రీకాంత్ రెడ్డి మహిళా ఉపాధ్యక్షురాలుగాహాజిరాబి కార్యదర్శులుగా పి బ్రహ్మం, షేక్ మౌలాలి, శంషాద్ లను ఎన్నుకొన్నారు.అదేవిధంగా జిల్లా కౌన్సిలర్ లుగా ముని రెడ్డి, ప్రసన్నకుమార్ ,మోమిన్ ఇస్మాయిల్ ,బాబూజీ నాయక్ ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మొయినుద్దీన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తామన్నారు. తమపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు పి ఆర్ టి యు నాయకులకు సభ్యులకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## మండలం లోని ముద్దవరం మరియు ఎం.పెండెకల్ గ్రామాల్లో పొలం పిలుస్తోంది.




బేతంచెర్ల నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్ స్థానిక మండలం లోని ముద్ద వరం మరియు ఎం పెండెకల్ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బుధవారం బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి కిరణ్ కుమార్ తెలిపారు.ప్రస్తుతం మినుము మరియు పెసర పంటల పూత లో తామర పురుగు అధికంగా గమనించ డం జరిగిందని తెలిపారు.తామర పురుగు నివారణకు ఫిప్రోనిల్ మరియు తీయోమెతోక్సిమ్ కలిసి ఉన్న పురుగు మందును పిచికారి చేసుకుంటే తామర పురుగు తగ్గుతుందని తెలిపారు

ఈ రబీ లో వేసిన శనగ, జొన్న, మినుము,వరి,వేరుశనగ మరియు ఉల్లి పంటలకు మీ సేవ లో పంట భీమా చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఈఓ మధు అగ్రికల్చర్ అసిస్టెంట్ లు నాగమణి మరియు జీషన్ పాల్గొన్నారని తెలియజేశారు.



## బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ కార్యక్రమం




పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :27 బాల్య వివాహ విముక్తి భారత్ ప్రచారం లో భాగంగా డోన్ పట్టణంలోని కోర్టు భవనం నుండి ప్రధాన రహదారి గుండా పాత బస్టాండ్ లోని గాంధీ సర్కిల్ వరకు డోన్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి తంగమణి, జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ రాహుల్ అంబేద్కర్, ఐసిడిఎస్ ఉద్యోగుల సహకారంతో బాల్య వివాహ నిరోధిక చట్టం, ఫోక్సో చట్టం మీద అవగాహన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అనంతరం బాల్య వివాహాల నిర్మూలన కై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి తాంగమని మాట్లాడుతూ బాల్య వివాహాల గురించి పాఠశాలలో నేడు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జడ్జి పేర్కొన్నారు. భారతదేశంలో పూర్తిగా బాల్యవివాహాలు నిషేధించే విధంగా ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని ఆమె అన్నారు. బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన 1098, నెంబర్ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని జడ్జి తెలిపారు. బాల్యవివాహాల వల్ల బాలికలకు విద్య,రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శంషాద్ బేగం, ఐసిడిఎస్ ఉద్యోగులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఇన్సూరెన్స్ చేసుకోవాలి



**కొత్తపల్లి: నవంబర్ 27పల్లె వెలుగు న్యూస్** మండలంలోని మాడుగుల, ఎర్రమటం, ముసలిమాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమన్ని మండల వ్యవసాయ అధికారి మహేష్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు

బి. ఆంజనేయ గారు హజారు కావడం జరిగింది. మండలంలో ప్రస్తుతం రెండవ పంట వేసిన ప్రతి రైతు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఇన్సూరెన్స్ కొరకు సమీప మీ సేవలో కాని సిఎస్సి సెంటర్లో కాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దీనిద్వారా అకాల నష్టాలు జరిగినప్పుడు రైతులు ఇన్సూరెన్స్ పొందవచ్చు అని అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రాష్ట్రంలో రాబోవు రెండు మూడు రోజుల్లో తుఫాను హెచ్చరికలు ఉన్నందున రైతులు కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటని వర్షాలకు ముందు కోయరాదని చెప్పడం జరిగింది. అలాగే ప్రస్తుతం వరి గింజలు తడిచినట్లయితే మొలకెత్తకుండా ఉండడానికి ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పనలపై ఉండే విధంగా పిచికారి చేసుకోవాలని చెప్పడం జరిగింది.

అలాగే పొలంలో నిలిచిన నీటిని కాలువల ద్వారా బయటకు పంపివేయాలని రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది..ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే మహేష్ గారు, గ్రామ వ్యవసాయ సహాయకుడు గౌరమ్మ, రవీంద్ర నాయక్ తలారులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది....



## డిసెంబర్ 14 "జాతీయ లోక్ అదాలత్ "

### వి.దివ్య. జూనియర్ సివిల్ జడ్జి.



**నందికొట్కూరు నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** డిసెంబర్ 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య తెలిపారు. బుధవారం స్థానిక కోర్టు నందు డిసెంబర్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహణపై దివ్య ఆధ్వర్యంలో పోలీస్ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ లోక్ దాలత్ నందు క్రిమినల్ మరియు ఎక్సైజ్ కేసులో పరిష్కారానికి కృషి చేయాలని జడ్జి వారికీ సూచించారు. సమావేశంలో అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు, వివిధ మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మిద్దాం




**మహానంది నవంబర్ 27పల్లె వెలుగు న్యూస్** బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎంపీడీవో మహబూబ్ దౌల,ఈవోఆర్డి నాగేంద్రుడు పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు సాంఘిక దురాచారం,నేరమన్నారు.బాలికల విద్య,రక్షణ,ఆరోగ్యం,వారి అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు.బాలికలను చదివిద్దామని,వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు భాస్కర్,సుమాంజలి, సుహాసిని,లక్ష్మీప్రసన్న,ఇర్ఫాన్ ,నాగేంద్ర నాయక్,ఎంజిఎన్ఆర్జిఎస్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రైతులు తుఫాను హెచ్చరికలను పాటించండి. ఏవో రంగ నేతాజీ




**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** రైతులు తుఫాను హెచ్చరికలను పాటిస్తూ పంటలు నష్టపోకుండా మెలుకువలు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రంగ నేతాజీ రైతులకు సూచించారు. బుధవారం చిన్న పొంగలి పెద్ద వంగలి గ్రామాలలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు వరి పంటలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరి పంట గింజ గట్టిపడే దశలో, కోత దశలో ఉంది గనుక గాలి వర్షాలకు కనుపుల వద్ద విరిగి నేల వాలే అవకాశం ఉందన్నారు. అష్ట నివారణకు నేలలో వీలైనంత త్వరగా దుబ్బులను లేపి నిలబెట్టి కట్టలుగా కట్టే చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు పడిపోయి నీట మునిగినట్లయితే మొలక రాకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పొలంపై పిచికారి చేయాలన్నారు. మీరు నిలవకుండా మురికి కాలువల ద్వారా వెళ్లేటట్లు బాటలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంట భీమా కొరకు రైతులు తమ వాటా ప్రీమియాన్ని డిసెంబర్ 15వ తేదీ లోపు సమీప మీసేవ కేంద్రంలో గాని సిఎస్సి బ్యాంకు నందు గాని చెల్లించవచ్చన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, సచివాలయ వ్యవసాయ అధికారులు, రైసు భరోసా కేంద్రం నందు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్న ఆశీస్సులతో హైందవ శంఖారావానికి నాంది





**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27 . పల్లె వెలుగు న్యూస్** :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దేవాలయాల పై రాజకీయ పెత్తనం వీడి స్వయం ప్రతిపత్తి కోసం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో 5 జనవరి 2025 న జరగబోతున్న భారీ బహిరంగ సభ హైందవ శంఖారావం కు సంబంధించిన మొట్ట మొదటి మండల హిందూ సమ్మేళనం శ్రీశైలం లో బుధవారం జరిగింది.ఈ సందర్భంగా పలువురు స్వామీజీలు వేద ఆశీర్వచనాలతో మండల సమ్మేళనాన్ని ప్రారంభించారు ముఖ్య వక్తగా విచ్చేసినటువంటి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ యుగంధర్ గారు దేవాలయాల్లో రాజకీయ జోక్యాలు మితిమీరాయి అన్నారు.హైందవ శంఖారావం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కో కన్వీనర్ యర్రం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సమాజానికి దేవాలయాలను స్వయంగా నిర్వహించుకునే శక్తి ఉందని దేవాలయాలు రాజకీయ నిరుద్యోగులకు అడ్డాలు కాదని అన్నారు.ఈ సమ్మేళనంలో హైందవ శంఖారావం జిల్లా కన్వీనర్ కిషోర్ ,రవాణా ప్రముఖ్ రాంప్రసాద్ నంద్యాల జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గిరిధర్ బాబు , ఎలిశెట్టి మణికంఠ ,మల్లికార్జున , కాశయ్య నారాయణ, సంజీవరాయుడు మరియు వెయ్యికి పైగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసెంబర్ 15 నాటికి 1169 గృహాలు పూర్తి కావాలి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూప్ స్థాయి, ఆర్ సి స్థాయిలో ఉన్న 1169 గృహాలు డిసెంబర్ 15 తేదీ నాటికి పూర్తిస్థాయిలో పూర్తయి గృహప్రవేశానికి సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ డిఈ, ఎ ఈలను లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పూర్తి దశలో వున్న ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, ఈఈ హరిహర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ రెండవ పక్షంలో లక్ష గృహాలు పూర్తిచేసి సంబంధిత లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించాలన్న దృక్పథంతో జిల్లాల వారీగా లక్ష్యాన్ని కేటాయించిందన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో 2822 గృహాలకు గాను 1653 గృహాలు పూర్తయ్యాయని మిగిలిన రూప్ స్థాయి, ఆర్ సి స్థాయిలో ఉన్న 1169 గృహాలు డిసెంబర్ 15 తేదీ నాటికి పూర్తయ్యేలా గట్టి చర్యలు తీసుకోవాలని హౌసింగ్ డిఈ, ఎ ఈలను లను ఆదేశించారు. రోజువారీగా కేటాయించిన లక్ష్యం మేరకు సంబంధిత లబ్ధిదారులను సంప్రదించి మోటివేట్ చేస్తూ సంబంధిత మెటీరియల్ విషయంలో సపోర్ట్ చేస్తూ చివరి దశలో ఉన్న ఇళ్లను త్వరితగతంగా, వేగవంతంగా పూర్తిచేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్ని మండలాల నుండి లబ్ధిదారుల జాబితా రెండు రోజుల్లో పంపడంతో పాటు సంబంధిత సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశాలు నిర్వహించుకొని రోజువారి లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డిఆర్డిఏ ద్వారా లక్ష రూపాయల రుణ మంజూరుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. అలాగే పూర్తయిన ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలను ఆదేశించారు.లి పీఎం జన్మాన్ కింద మంజూరైన 526 గృహాల నిర్మాణం కూడా అధ్వానరీతిలో ఉందని లబ్ధిదారులను మోటివేట్ చేస్తూ బేస్మెంట్ స్థాయికి తీసుకువచ్చి అప్డేట్ చేస్తే 70,000 రూపాయలు మంజూరు అవుతాయని కలెక్టర్ తెలిపారు. పీఎం ఏవై కింద పెండింగ్ లో ఉన్న 176 గృహాలను కూడా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే 15 రోజులు ప్రయత్న లోపం లేకుండా చివరి దశలో ఉన్న ఇళ్లను పూర్తిస్థాయికి తీసుకువచ్చి గృహప్రవేశానికి సిద్ధంగా ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ డిఈ, ఏఈ లను ఆదేశించారు.




## బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి.

### వి.దివ్య. జూనియర్ సివిల్ జడ్జి.




**నందికొట్కూరు నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథాటి ఆదేశాల మేరకు బుధవారం నందికొట్కూర్ జూనియర్ సివిల్ జడ్జి దివ్య ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ముందుగా బాల్య వివాహక్ ముక్తిభారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి జడ్జి దివ్య మాట్లాడుతూ సమాజంలో చిన్నతనంలోనే బాల్య వివాలు చేయడం వల్ల ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందని, ఇది చట్ట వ్యతిరేకమని అని అన్నారు. అంతేకాకుండా బాల్య వివాహాలను అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని సూచించారు. బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలను సమాజంలో తెలియపరుస్తూ తల్లిదండ్రుల్లో మార్పు తీసుకురావాలని, అదేవిధంగా బాలికలు సమాజంలో ఎలా ప్రవర్తించాలో తల్లిదండ్రుల వారికి అవగాహన కల్పిం చాలని ఆమె కోరారు . ఈ కార్యక్రమంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు, మెప్మా మహిళలు, సోషల్ వర్కర్ పాల్గొన్నారు.




## శ్రీ సుజయీంద్ర ఆరోగ్యశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం



**మంత్రాలయం, పల్లె వెలుగు న్యూస్** : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో నిర్వహించ బడిన శ్రీ సుజయీంద్ర ఆరోగ్యశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆశీస్సులతో, ఎమ్మిగనూరు ఆర్ కె కంటి వైద్య నిపుణులు డాక్టర్ హేమంత్ కుమార్ నేతృత్వంలో ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది భక్తులు, మంత్రాలయం, మండల పరిధిలోని ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించారు. ఇందుకు భక్తులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



## శ్రీ మఠంలో ద్వాదశి పూజలు



**మంత్రాలయం, పల్లె వెలుగు న్యూస్** : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ద్వాదశి పూజలు ఘనంగా జరిగాయి. పీఠాధిపతులు శ్రీ సుభదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి విశేష పంచామృతాభిషేకం, ఫల పుష్పాభి షేకం, సుప్రభాత సేవ, తులసి అర్చన, ఉత్సవ రాయల పాద పూజ, కనక మహా పూజ, పాద పూజ, నిత్య నిర్మల్య అభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మూల రామ దేవతలకు విశేష అభిషేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. భక్తులు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను గజ, కొయ్య, వెండి, బంగారు, నవరత్న రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. ఉత్సవ రాయలకు ఉయ్యాల సేవలు చేసి మహా మంగళహారతి ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు రథోవాల్లో పాల్గొన్నారు.





# 14 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 9 98 650 రూపాయలు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

## ఆళ్లగడ్డలో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు
## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ
## “చివరి ఆయకట్టుకు వరకు నీరు అందిస్తాం
## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ నియోజకవర్గం లో గత ప్రభుత్వంలో ఏదైతే అభివృద్ధిని ప్రజలు కోల్పోయారు ఆ అభివృద్ధిని తమ ప్రభుత్వ ఆయాయంలో చేసి చూపిస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు బుధవారం పట్టణంలోని టిడిపి ఆఫీస్ కార్యాలయంలో మాట్లాడుతూ సుమారు రెండు వారాలు పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ప్రజల సమస్యపై వాణి వినిపించడం జరిగిందన్నారు అసెంబ్లీ బడ్జెట్ సమావేశం లో ఏమి జరిగిందన్న విషయంపై ప్రజలకు తెలియజేయాలని ఈ మీడియా సమావేశం ముఖ్య ఉద్దేశమన్నారుఆళ్లగడ్డ అభివృద్ధి కోసం అసెంబ్లీలో చాలా సమస్యల గురించి తమ వాణి వినిపించడం జరిగిందన్నారు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో సబ్టేషన్ చాలా తక్కువగా స్తంభాలు మెటీరియల్ ఇస్తున్న కూడా వర్క్ పనిచేయలేని పరిస్థితుల్లో ఉన్నారని అందుకు సంబంధించి విద్యుత్తు ఏఈలు తక్కువగా ఉన్న కారణంగా వారిని భర్తీ చేయాలని సంబంధిత మంత్రులను కోరినట్లు త్వరలోనే ఏఈలను భర్తీ చేస్తామని మంత్రులు. హామీ ఇచ్చారన్నారు ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు ఉన్నారని అందుకు సంబంధించిన ముఖ్యంగా కంటికి ,డెంటల్ కి సంబంధించిన ఆ శాఖ మంత్రి తో మాట్లాడడం జరిగిందని త్వరలోనే అన్ని ఏర్పాట్లు చేస్తామని ఆళ్లగడ్డ ప్రజలకు అందుబాటులో ఉంటాయని హామీ ఇవ్వడం జరిగిందన్నారు సిపి డబ్ల్యూ స్కీమ్ సంబంధించి శ్రీరంగాపురం గ్రామం దగ్గర అది ఆగిపోవడం వల్ల సుమారు 20 గ్రామాలకు త్రాగునీరు అందకపోవడంతో ఈ విషయంపై ఈ సమస్యపై ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సీఎం దృష్టికి తెలిపినట్లు త్వరలోనే వీటన్నిటిని పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారునియోజకవర్గ రైతులకు సంబంధించి చివరి ఆయకట్టు ఖవరకు కూడా నీరందిస్తామని ఖచ్చితంగా రైతులను ఆదుకుంటామని రైతుల రైతుల వెంట మేము అండగా ఉంటామన్నారువైసిపి పార్టీలో ఏ క్యాడర్ ఉందో తెలియదు కానీ అనవసరమైన వ్యాఖ్యలు నాపై చేస్తే పబ్లిసిటీ వస్తుంది అన్న ఉద్దేశంతో పిచ్చిపిచ్చి మాటలుమాట్లాడుతున్నారన్నారుఅసెంబ్లీలో పోలీస్ వ్యవస్థ గురించి ఎందుకు మాట్లాడారు అని మీరు అడుగుతున్నారు కదా చాగలమర్రి పట్టణంలో ఐదేళ్ల బాలికపై లైంగిక దాడి చేశారు దానికి సంబంధించ ఫోరన్ షిక్ ల్యాబులు మనకు అందుబాటులో లేవు కనుక అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందన్నారు చాగలమర్రిలో ఐదేళ్ల బాలికపై జరిగిన దాడిని ఎందుకు ఖండించలేకపోతున్నారు కేవలం వైసీపీ యాజమాన్యానికి సంబంధించిన స్కూలు కనుక మాట్లాడలేకపోతున్నారని ఆమె అన్నారు ఏదైనా ఆధారాలు ఉంటే మీడియా సమావేశం పెట్టి మాట్లాడండి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే కచ్చితంగా కేసులు పెడతామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు ఆళ్లగడ్డ తాలూకాలోని 14 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద 9.98.656 రూపాయల చెక్కులను బాధితులకు ఆమె అందజేశారు

# వెండితెర ఉత్సవాలలో తెలంగాణ నృత్య రవళి




గోండుల జీవన సంస్కృతిలో పురుడుపోసుకున్న కళారూపం గుస్సాడీ నృత్యం. గోవాలో ప్రస్తుతం జరుగుతున్న 55వ ‘ఇఫీ’ (అంతర్జాతీయ భారత చలనచిత్రోత్సవాలు)లో గుస్సాడీ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలవడం విశేషం. తెలంగాణ గిరిజన సంస్కృతీ పరిమళాలను ఈ నృత్య కళారూపం పరివ్యాప్తం చేస్తోంది.

భారతీయ చలన చిత్ర రంగంలో అత్యుత్తమ చిత్రాలను ఇఫీ ఉత్సవాల్లో ప్రదర్శిస్తారు. భారతావని అంతటా వికసిస్తున్న, విరాజిల్లుతున్న కొత్త సినిమా దృక్కోణాలు, విభిన్న కథనాలు, వినూత్న చలనచిత్ర శైలులను ఆకళింపు చేసుకోవడానికి ఇఫీ ఉత్సవాలు విశేషంగా దోహదం చేస్తున్నాయి. అంతేకాకుండా ఆసేతు హిమాచలంలోని విలక్షణ సాంస్కృతిక వైవిధ్యం కూడా వివిధ రూపాలలో ఇఫీలో ప్రదర్శితమవుతుంది. ఇందులో భాగంగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (గేయ, నాటక విభాగం) ఈ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవాలలో భారతదేశంలోని విభిన్న గిరిజన, సంప్రదాయ జానపద కళల నృత్య రూపాలకు తొలిసారి వేదిక కల్పించింది.

ఇఫీ ఉత్సవాల్లో ప్రదర్శనలకు గాను వివిధ రాష్ట్రాలకు చెందిన పది జానపద, గిరిజన, శాస్త్రీయ నృత్య బృందాలను ఎంపిక చేశారు. ఈ బృందాలు ఇఫీ ఉత్సవాలలో భాగంగా తమ కళారూపాలను ప్రదర్శిస్తున్నాయి. ఆకర్షణీయమైన, ఆహ్లాదకరమైన ఈ నృత్య ప్రదర్శనలు భారతదేశ గొప్ప సాంస్కృతిక వైవిధ్యం, శోభాయమానమైన సంప్రదాయాలను పరిచయం చేస్తున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక ఉత్సవాలలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంత గిరిజన గోండు కళాకారుల గుస్సాడి నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించి విశేష ప్రశంసలనందుకున్నాయి. ఇది తెలంగాణకు దక్కిన అపూర్వ గౌరవం.

ఆదిలాబాద్ జిల్లా రాజగోండు గిరిజనులు దీపావళి పర్వదినాల సమయంలో చేసే సంప్రదాయ నృత్యమే ‘గుస్సాడి’. గోండులు దసరాకు మూడు మాసాలు ముందు నుండే అడవి రాజులకు (ఏత్మ దేవత) అకాడీ పూజలు నిర్వహిస్తారు. దసరా పండుగ తర్వాత భోగి నిర్వహిస్తారు. ఆ భోగినాడే గోండులు గుస్సాడీలు (శివ స్వరూపం)గా, పోరిక్ (పార్వతి స్వరూపం) గా అలంకరణ చేసుకుని పొలిమేర దేవత (ఆకిపేన్)కు పూజలు నిర్వహిస్తారు. ఆ తర్వాత తమ బంధువుల గ్రామాలకు వెళ్ళి వారి ఆతిథ్యాన్ని స్వీకరించి అక్కడ దండారి నృత్యం చేస్తారు. గోండులకు ఇదొక అనూచాన సంప్రదాయం. ఇది ఆశ్వయుజ పౌర్ణమితో మొదలై దీపావళి పండుగ వరకు సాగుతుంది. దండారీ ఉత్సవాలు గోండు గూడేలకు సరికొత్త అందాన్ని తెచ్చి పెడతాయి. దండారిలోని ఒక భాగమే గుస్సాడి నృత్యం. గుస్సాడీ కళాకారులు హెూమం (తడిమి)లోని బూడిదను శరీరానికి, బొగ్గు నలుపును ముఖానికి పూసుకుంటారు. తలపై నెమలి పింఛాన్ని (సింగరల్ టోపి) ధరించి, నడుముకు పొడవాటి లంగోటిని, మువ్వల ఘంటలు, కాళ్ళకు గజ్జెలు కట్టుకుని, చేతిలో (గంగరం సోట) కమండలం కర్రను పట్టుకుని నృత్యం చేస్తారు. గుస్సాడి నృత్యానికి తుడుం, డప్పు, పర్రవెట్టే, కొమ్ము వంటి వాద్యాలను ఉపయోగించడం పరిపాటి.

ఇఫీ ఉత్సవాల్లో భాగంగా గోవాలోని తాజ్ సిదా దే హెూటల్, కళా అకాడమీ, శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం, ఐనాక్స్ వంటి వివిధ వేదికలపై గుస్సాడీ నృత్యాలను ప్రదర్శిస్తున్నారు. ఈ ప్రదర్శనలు పలు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి వచ్చిన సినిమారంగ ప్రతినిధులను, సినిమా అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రాచీన కళారూపాల పునరుజ్జీవనానికి ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నది. తనదైన ఒక నూతన సాంస్కృతిక విధానంతో తీసుకొచ్చిన మార్పులు భారతీయ కళా రంగంలో కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. గతంలో ప్రాచీన కళారూపాలను జాతీయస్థాయిలో ప్రదర్శించడమనేది చాల సకృత్తుగా జరిగేది. గ్రామీణ మట్టి పరిమళాలను విరజిమ్మే తెలంగాణ జానపద కళారూపాలు తెరమరుగు కాకుండా వాటికి జాతీయ, అంతర్జాతీయ సువిఖ్యాతిని సమకూర్చేందుకు ప్రభుత్వం తన శాయశక్తులా ప్రయత్నిస్తోంది. ఈ కృషిలో భాగంగానే ప్రస్తుతం గోవాలో జరుగుతున్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో తెలంగాణ జానపద సంప్రదాయ నృత్యం గుస్సాడీని ప్రదర్శిస్తున్నారు. గుస్సాడీకి లభిస్తున్న ఈ ప్రఖ్యాతిని గ్రామీణ కళారూపాలకు పట్టం కట్టడంగానే భావించాలి. ఇఫీ లాంటి అంతర్జాతీయ ఉత్సవాలలో గుస్సాడి వంటి జానపద కళారూపాలను ప్రదర్శించడం వల్ల విదేశీయులకు మన కళారూపాలు పరిచయం కావడమే కాకుండా, మన పర్యాటక రంగం అభివృద్ధికి సైతం దోహదం చేకూరుతుంది. భవిష్యత్తులో భారతదేశంలో జరిగే అంతర్జాతీయ ఉత్సవాలు, ఇతర కార్యక్రమాలలో ఇలా జానపద నృత్యాలను ప్రదర్శించడం వల్ల ఆ కళలన్నీ సజీవంగా కొనసాగుతూ ఉంటాయి.

తెలంగాణ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ విభాగం అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ నిర్దేశకత్వంలో ఈ ప్రదర్శనలు సాగుతున్నాయి. కనక సుదర్శన్, కుమ్రా సాయిరాజ్, జుంగ్కా సంజయ్ కుమార్, మెస్రం లక్ష్మణ్, సోయం రమేశ్, సిడం గోపాల్, ఆత్రం అర్జున్, కనక శ్రీకాంత్., మెస్రం నవనాథ్ తమ గుస్సాడీ నృత్యహేలతో తెలంగాణ కళా సంప్రదాయాలకు ఒక విలక్షణ గుర్తింపు తెస్తున్నారు.

# ప్రయాణం.. ప్రాణసంకటం




**మేడ్చల్** వ్యాపార, వాణిజ్య, విద్యా రంగంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చెందిన మేడ్చల్ జిల్లా ప్రాంతంలో ప్రయాణ సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. జిల్లా నగర శివారు చుట్టూ ఉండటం, శివారు ప్రాంతాల్లోనే ఇంజనీరింగ్ కాలేజీలు ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు కాలేజీలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం కాలేజీ సమయాల్లో ఆర్టీసీ బస్సులన్నీ విద్యార్థులతో కిక్కిరిసిపోతున్నాయి. జిల్లాలో మేడ్చల్, ఘట్‌కేసర్, కీసర మార్గాల్లో పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. నగరం నుంచి ప్రతిరోజు దాదాపు వేల మంది విద్యార్థులు కాలేజీలకు రాకపోకలు సాగిస్తుంటారు. జిల్లాలో మేడ్చల్, కుషాయిగూడ, బోడుప్పల్ ఆర్టీసీ డిపోల ద్వారా బస్సులు ప్రతి రోజు నగరంతో పాటు ఇతర ప్రాంతాలకు నడుస్తుంటాయి. అయితే బస్సులు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా నడపటం లేదు. పెరిగిన ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా జిల్లాలో ఆర్టీసీ తమ వాహనాలను నడపక పోవటంతో ప్రైవేటు వాహనాలు మాత్రం పెద్ద ఎత్తన పెరిగాయి. ప్రతీ రోజు వేలాదిమంది ప్రయాణీకులు మేడ్చల్ నుంచి నగరంలోని పరిశ్రమల్లో, వ్యాపార సంస్థల్లో పనిచేయటానికి వస్తుంటారు. దీనికి తోడు జిల్లాలో విద్యాపరంగా పెద్ద ఎత్తున ఇంజినీరింగ్ కళాశాలలు వెలిశాయి. దీంతో వేల సంఖ్యలో విద్యార్థుల రాకపోకలు ఈ ప్రాంతంలో జరుగుతున్నాయి.

# నారావారి పల్లెలో సోదరుడు రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలలో పాల్గొనటానికి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు



**తిరుపతి, చీఫ్ బ్యూరో నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** నారావారి పల్లె నందు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలలో పాల్గొనడానికి బుధవారం సాయంత్రం 6.35 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి సాదర స్వాగతం లభించింది.

టీటీడీ ఈవో శ్యామల రావు, జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ , ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ సివి ఎస్వో శ్రీధర్, అదనపు ఈఓ సి.హెచ్ వెంకయ్య చౌదరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, తిరుపతి, నగరి ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, కోనేటి ఆదిమూలం, ఆరని శ్రీనివాసులు, భాను ప్రకాష్, ఎంఎల్ఏ థామస్, ఎంఎల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారా లోకేష్ ఉన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి నారావారి పల్లెకు రోడ్డు మార్గాన బయలుదేరారు.




# నేడు డయాల్ యువర్ డీఎం కార్యక్రమం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 27 .పల్లె వెలుగు న్యూస్ :**డయల్ యువర్ డి . యం నంద్యాల ప్రోగ్రాంప్రయాణికుల సౌకర్యార్థము మరియు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రయాణికుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు 28-11-2024 వ తేదిన గురువారం ఉదయము 11.00 గంటల నుండి 12.00 వరకు నంద్యాల డిపో నందు “డయల్ యువర్ డి.యం ప్రోగ్రాం” నిర్వహించబడును, డిపో మేనేజర్ గంగాధర్ బుధవారం తెలిపారు. అందువలన ప్రయాణికుల సమస్యలు ఏవైన వుంటే నంద్యాల డిపో మేనేజరు యొక్క సెల్ నం.7382870767 కు తెలియచేయవలెను అని అన్నారు.

# మాండ్ర, ఎమ్మెల్యే గిత్త జయ సూర్య లను సన్మానించిన ఏబీయం పాలెం టిడిపి నాయకులు.



**నందికొట్కూరు నవంబర్ 27 .పల్లె వెలుగు న్యూస్** నంద్యాల టిడిపి పార్లమెంటు ఇంచార్జ్ మంద్రా శివానందరెడ్డి, మంద్రా సురేంద్ర నాథ్ రెడ్డిలను మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ను నందికొట్కూరు పట్టణానికి చెందిన ఏబీయం పాలెం టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకార్ ల ఆధ్వర్యంలో అల్లూరు గ్రామంలో వారికీ శాలవా వేసి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్, కాటేపోగు వంశీ, చిన్న వంశీ,ప్రేమ్ రాజు,గుండెపోగు కళ్యాణ్ , గుండెపోగు కిరణ్ , అడివప్ప, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి



**మహానంది నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్** ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటించాలని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆదేశించారు.తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు భగవాన్ దాస్,సిబ్బందితో కలిసి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే వారి పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలని కోరారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.అనంతరం తిమ్మాపురం లోని ఏపీ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు జరుగుతున్న వైద్య,ఆరోగ్య పరీక్షల కార్యక్రమం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.నంద్యాల జిల్లాలో 30 పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు.ఆయన వెంట డాక్టర్ భగవాన్ దాస్,పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.